ENTERED
KSR02131176

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఏప్రిల్ 17, 2016

కథా నిలయం
శ్రీకాకుళం

కామిక్ కల్చర్











కుస్తీపై పట్టు

అమీర్ ఖాన్ 'దంగాల్' కన్నా ముందు సల్మాన్ ఖాన్ 'సుల్తాన్'గా కుస్తీపై పట్టు పట్టబోతున్నాడు. మల్ల యోధుల జీవిత గాథలను వరసపెట్టి తెరపై చూపించబోతోంది బాలీవుడ్. వాటి కోసం పాత్రధారులు కుస్తీ పట్టులో కఠిన శిక్షణ పొందుతూ సినిమాకు మరింత పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడా లిస్ట్‌లో ప్రభాస్ కూడా చేరిపోయాడని అంటున్నారు. బాలీవుడ్‌లోను 'బాహుబలి' హిట్ కావడంతో తర్వాత రాబోయే సీక్వెల్ 'బాహుబలి-2' కోసం ఇలా మల్ల యుద్ధ పాఠాలు నేర్చుకుంటున్నాడట. జాన్ అబ్రహం, సల్మాన్ సోదరుడు సొహైల్ ఖాన్‌లిద్దరూ భారతీయ మల్ల యోధుడు గ్రేట్ గామా పెహల్వాన్ జీవిత కథలో జీవించేందుకు ఎవరి ప్రాజెక్ట్‌పై వారు కుస్తీలు పడుతున్నారు. అయితే మరో విశేషమేమంటో ఫోగట్ సిస్టర్స్ కథ కాదు గానీ ఓ బాలీవుడ్ హీరోయిన్ కూడా కుస్తీలో మెళకువలు నేర్చుకుంటోంది. ఆమే అనుష్క శర్మ, అది సల్మాన్ 'సుల్తాన్' సినిమా కోసం. ఇందులో హీరో హీరోయిన్‌లిద్దరూ మల్ల యోధులే. మరో దంగాల్ వీరుడు దారా సింగ్ జీవిత కథ కూడా రాబోతోందని బాలీవుడ్‌లో వార్తలు. ఇలా చూస్తే ఒకప్పుడు 'చక్ దే ఇండియా' చిత్రం ప్రభ కోల్పోతున్న హాకీ క్రీడపై కాస్త ఆసక్తి పెంచింది. ఇలానే సీరియల్‌గా వచ్చేస్తున్న ఈ చిత్రాలు కుస్తీకి కూడా మంచే చేస్తాయని ఆశిద్దాం.

ENTERED
KSRO213117



200 మంది పిల్లలకు పెంపుడు తండ్రి

ఎక్కడైనా ఎవరైనా ఒకరిద్దర్ని.. మహా అయితే నలుగుర్ని... పెంచుకోవడం, దత్తత తీసుకోవడం చూస్తుంటాం. ఇలాంటి వారిలో బాలీవుడ్, హాలీవుడ్ సినీతారలు, క్రీడాకారులే అధికం. సామాన్యులు చాలా స్వల్పంగా కనిపిస్తుంటారు. కానీ 200 మంది పిల్లలను పెంపుడు బిడ్డలుగా సాకుతున్న రైల్వే అధికారి ఒకరు చెన్నైలో వున్నారు. ఎక్కడో మహారాష్ట్రకు చెందిన ఈ చిన్నారులను ఆదుకోవాలన్న ఆలోచన ఎందుకొచ్చిందో... ఎలా వచ్చిందో తెలిపేదే ఈ కన్నీటి కథనం.

ఆ పెద్దమనసు మరెవరిదో కాదు. చెన్నైకి చెందిన అజీత్ సక్సేనాది. చేసేది రైల్వే ఉద్యోగమే అయినా అనాథలను ఆదుకోవడంలో గొప్ప దొడ్డ మనసు. వారు ఎక్కడికెళ్లినా అజీత్ పిల్లలుగానే చెప్పుకుంటారు. అయితే ఇదంతా ఎనిమిదేళ్ల కిందట ప్రారంభమైంది. 2008లో మహారాష్ట్ర విదర్భలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పులు, కొరవడిన గిట్టుబాటు ధర, పెరిగిపోయిన వ్యవసాయ ఖర్చులు అందుకు కారణం. అతనికి ఓ భార్య, నలుగురు పిల్లలు వున్నారు. వారిలో ముగ్గురు ఆడపిల్లలే. వరుసగా దీప (14), సప్న (11), స్వాతి (7). కుటుంబానికి వెన్నెముక లాంటివాడే చనిపోవడంతో వారంతా తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. భవిష్యత్తుపై ఎలాంటి ఆశా లేకుండా పోయింది. అయితే ఆ తర్వాతి పరిణామాన్ని వారు ఊహించనేలేదు. దీపకు ఇప్పుడు 22 సంవత్సరాలు. నర్సింగ్‌లో డిగ్రీ పుచ్చుకుని ఆస్పత్రిలో పనిచేస్తోంది. సప్న కూడా అక్కలాగా ఈ మధ్యే నర్సింగ్ పూర్తి చేసింది. స్వాతి బెంగళూరులో బిఎస్సీ రెండో సంవత్సరం చదువుతోంది. విద్యావంతులైన ఆ ముగ్గురూ గుండెల నిండా నింపుకున్న ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తు ప్రణాళికలు వేసుకుంటున్నారు. వీరి విజయాల వెనక వున్నది మరెవరో కాదు. అజిత్ సక్సేనానే తండ్రిని కోల్పోయిన ఆ పిల్లలను మొట్టమొదటచూసినప్పుడు...వారి పూరింటిలో కూర్చుని ఏడ్చేశాడు. వారి దరిదాపుల్లో ఒక్క ఆశారేఖ కూడా లేదే అన్న బాధ అతనితో కళ్లంట నీళ్లు పెట్టించింది. ఇలా విదర్భలో ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతుల కథనాలను పత్రికల్లో చదివి కదిలిపోయాడు. అప్పుడతని ముందు రెండే రెండు దారులున్నాయి. ఒకటి ఇంటికెళ్లిపోయి బాధతో కుమిలిపోవడం. రెండు వారికి ఆపన్న హస్తాన్ని అందించడం. అంతిమంగా రెండవ దాన్నే ఎంచుకున్నాడు. ఆత్మహత్యలను ఆపేందుకు, బలవన్మరణాలకు పాల్పడిన వారి బిడ్డలను అదుకునేందుకు ఏదో ఒకటి చేయాలని నిశ్చయించుకున్నాడు. 10 రోజుల పాటు ఆఫీసుకు సెలవు పెట్టి విదర్భ పయనమయ్యాడు. సేవాగ్రామ్‌లో సర్వోదయ ఉద్యమంలో పాల్గొన్న వలంటీర్ల సాయంతో 15 గ్రామాలు చుట్టాడు. 29 రైతు కుటుంబాలను కలిశాడు. వారితో మాట్లాడాక అతను నిలబడ లేకపోయాడు బాధతో. ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతులు పెద్ద మొత్తంలో చేసిన అప్పు కేవలం 45,000 రూపాయలే. అతి తక్కువ రుణం 15 వేలే. అది అతని హృదయాన్ని ముక్కలు చేసిందనుకోవాలి. వారిని ఎలాగైనా ఆదుకోవాలన్న ధృఢ నిశ్చయంతో చెన్నై తిరుగు ప్రయాణమయ్యాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు మరో రైతు ఆత్మహత్య చేసుకున్నాడన్న వార్త అతని చెవినబడింది. రైతు తన కుమార్తె చదువు కోసం కొంత అప్పు చేశాడని, ఇప్పుడా అమ్మాయి చదువు కొనసాగించగలిగే స్థితిలో లేదని తెలుసుకున్నాడు. అప్పుడు ఆఖరిసారిగా ఒకటే అనుకున్నాడు. అందుకు అతని మిత్రులు కొందరు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. వెంటనే అలాంటి పిల్లలకు గ్రామాల్లో బ్యాంకు ఖాతాలు తెరిచాడు. వయసు, చదువును బట్టి వారి ఖాతాలో డబ్బు వేయసాగాడు. ఇది జరిగిన రెండు నెలల్లోనే రజని అనే అమ్మాయి నుంచి అజీత్‌కు ఫోన్ వచ్చింది. "మిమ్మల్ని కలిశాక నాకు ఒక నమ్మకం కలిగింది. నేను నర్సింగ్ చేయాలనుకుంటున్నాను' అందా అమ్మాయి. అయితే తను కోరుకున్న చోట చదువుకునేందుకు 2 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుంది. 'ఎక్కడైనా చదువుకుంటావా? ఫీజు నేనే కడతాను' అన్న ప్రశ్నకు ఆ అమ్మాయి సంతోషంగా అంగీకరించింది. చెన్నైలోని ఓ నర్సింగ్ స్కూలు యాజమాన్యంతో మాట్లాడి చేర్పించాడు. అలా గ్రామం నుంచి బయటికొచ్చి అజీత్ సాయంతో చదువు పూర్తి చేసుకున్న మొదటి అమ్మాయి రజని. ఎంతో కష్టపడి తమిళ్, ఇంగ్లిషు నేర్చుకుంది. గ్లోబల్ ఆస్పత్రిలో ఏడాది పాటు పనిచేసి ఇప్పుడు నాగ్‌పూర్‌లో స్థిరపడింది.

ఇలా ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు బిడ్డలు 200 మందిని చదివిస్తున్నాడు అజీత్. వారిలో అత్యధికులు అమ్మాయిలే. ముగ్గురు టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, 10 మంది నర్సింగ్ చేశారు. నల్గురు బెంగళూరులో బిఎస్సీ చేశారు. ఇందుకు అతని మిత్రులు, పెద్ద మనసున్న వారు, సంస్థలు సాయం చేస్తున్నాయి. ప్రస్తుతం నాగ్‌పూర్‌లో 'శరణాగత్ ఫౌండేషన్' స్థాపించే ప్రయత్నాల్లో వున్నాడు అజీత్. "మనందరం మన కుటుంబాలనే గీత దాటి బయటకు ఆలోచించి కనీసం ఒక్కరినైనా ఇలా చదివిస్తే బావుంటుంది. ఇప్పుడు నా పిల్లలందరూ ఎంతో ఆత్మవిశ్వాసంతో వున్నారు. వారికిప్పుడు ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు. వారంతా ప్రయోజకులు కావడం నాకెంతో సంతృప్తినిస్తోంది" అంటున్నాడు అజీత్ సంతోషంగా.



ఇండెక్స్

ప్రత్యేకం................3
కోటి రాగాల కోయిల
పరిచయం...............4
దూమ్స్ డే విత్తు బ్యాంకు
కార్టూన్ పంచ్......... 5
స్టార్...................10
ఆరోహి..ఆరోహి
తెలుసా................11
ధరిత్రీ దినోత్సవం

కామిక్ కళర్

అట్టమీది కథ.........6

నా కళ్ళతో - 12
అమ్మా..నాన్న
ఓ ట్రెక్కింగ్ చిన్నోడు

వింతలోకం...............14
ఊరి కోసం స్వారీ
విశేషం.....................16
కవలల ఊరు
కథ................18
దిద్దుబాటు
రుచి.....................21
మజ్జిగ చారు
బాల నేస్తాలు..............22
పిగ్గీ బ్యాంకు
పద వికాసం...............24

కబడ్డీ కెరటం

ఆటలంటే ఇష్టపడని పిల్లలుండరు. ఆటలు మాని చదువుకోమని చితకబాదినా కబడ్డీపై అతనికున్న ఇష్టాన్ని ప్రపంచానికి తెలిసేలా చాటిన రాహుల్ చౌదరి నిజంగా యూత్ ఐకాన్. విహార యాత్రకెళ్లే జంటల గురించి విన్నా కానీ విహారయాత్రలో ఒక్కటైన రేచల్, జెరేమీలు నిజంగా ఆదర్శ దంపతులు. పేద రైతు పేరున జారీ అయిన రుణాలను మింగేస్తున్న పెత్తందారుల నిజస్వరూపాలను వెలుగు చూపింది రుణమాఫియా కథ. వైఫై లేని ఫోన్లున్నాయంటే అతిశయోక్తి కాని ఈ రోజుల్లో శరణార్థులకూ వైఫైని అందించి వారి కుటుంబాలతో వారిని కలుపుతున్న తీరు మనసు కరిగించింది.

పద్మావతి ఏలూరు

నిజంగా అద్భుతం

ఫ్రేన్ జీవితంలో ప్రతి మజిలీ ప్రమాదాల మలుపులు తీసుకున్నా ప్రతి ప్రమాదాన్నుండీ బయటపడి లైఫ్‌ని టేకిట్ ఈజీగా తీసుకునే అతని ధైర్యాన్ని మెచ్చుకోలేకపోతున్నాం. మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాల్లో ఉగాదిని ఏఏ పేర్లతో పిలుస్తారో, ఎలా జరుపుకుంటారో వివరంగా తెలిపిన వివరాలు బాగున్నాయి.

ప్రకృతి యోధుడు సైమన్ అడవిని నరకకుండా కాపాడుతూ చెట్లను నాటిన తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. డి గ్లామర్ పాత్రల్లో నటులు తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు ఆకట్టుకున్నాయి. కార్టూన్ పంచ్, బుర్రకో బ్యాంక్, ఉగాది రుచులు బాగున్నాయి.

వెంకటేశ్వరరావు, తణుకు

అభినందనీయం

శరణార్థుల కోసం ఏదో ఒక సాయం చేస్తామంటూ ముందుకొచ్చే వారి గురించి విన్నాం. వైఫైతో సాయమందించాలనే ఆలోచన నిజంగా అభినందనీయం. 'నాన్న' సినిమాలో పరిచయమైన సారా అర్జున్ కెరీర్ విశేషాలు ఆకట్టుకున్నాయి. మది మదిలో ఉగాది, రుణమాఫియా,ఏడు వింతలు ఆద్యంతం చదివించాయి. శరీరంపై టాటూలు వేయడమే కాకుండా పెదాలకు ఓ ఆర్ట్ ఉందని తెలుసుకున్నాం. జికా దుస్తులు, పెద్దమనసు, ప్రేమ, పెళ్లి యాత్ర వింతగొలిపాయి. వజ్రాల ధగధగ, కార్టూన్ పంచ్, నవ్వుల్ పువ్వుల్, ప్రకృతి యోధుడు సైమన్, బంగారు నెమలి వివరాలు ఆకట్టుకున్నాయి.

అఖిల, కర్నూలు

సుసాధ్యమైన వేళ

కరువుతో అల్లాడిపోతున్న గ్రామాలు ఊరిని ఖాళీ చేసి వలస వెలుతున్న సందర్భాలు కోకొల్లలుగా చూస్తున్నాం. కానీ రాంచీలోని ఖాక్సీతోరా గ్రామంలో సైమన్ ఓరాన్ అనే వ్యక్తి వర్షాలు రాక వలసలు పోవడాన్ని చూసి చలించిపోయాడు. వర్షాలు రాకపోవడాన్నికి దట్టమైన అడవి లేకపోవడం చేత వర్షాలు పడడం లేదని గ్రహించి తన 85 ఏళ్ళ లో 65 సంవత్సరాలు అడవికి అంకితం చేయడం నిజంగా ఆదర్శప్రాయం. ఇతని ఆలోచన విధానం, అనుకరణ నేటి కరవు ప్రాంతాలకు ఒక చక్కటి ఆధారం కాగలదని ఆశిస్తున్నాను. ఏడు వింతలే వ్యాసం చాలా బాగుంది. ఎక్కడ ఉన్నా చావు నుంచి తప్పించుకోలేడు అంటారు మన పెద్దలు. అలాంటిది ఫ్రేన్ తన జీవితంలో ఏడు సార్లు చావు నుంచి తప్పించుకోవడం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది.

రాము, కడప

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

కోటి రాగాల కోయిల

ఆమె గొంతు మధురం. తను పాడితే సంగీతాభిమానులకు పరవశం. ఆమెది కోకిల గానం. అప్పటికీ ఇప్పటికీ అదే స్వరంతో తన పరంపరను కొనసాగిస్తున్న ఆమె గానకోకిల పి.సుశీల. గ్రామ్‌ఫోన్ రికార్డుల కాలం నుంచి ఇప్పటి ఐట్యూన్స్ క్లౌడ్ బేస్‌ల వరకు అన్నింటిని తన సుమధుర గీతాలతో రిఫ్రెష్ చేస్తున్న ఈ మెలోడీ క్వీన్ ఇటీవలే గిన్నిస్ రికార్డుల్లోనూ స్థానం సంపాదించుకుంది. ఈ సందర్భంగా ఓ రివైండ్..

- **పూ**ర్తి పేరు పులపాక సుశీల. పుట్టిన ఊరు విజయనగరం.
- చిన్నప్పటి నుంచే క్లాసికల్ మ్యూజిక్‌లో తర్ఫీదు పొందారు. 21 ఏళ్ల ప్రాయం నుంచే ఆమె కంఠానికి పట్టంకట్టారు.
- అనేక సంగీత పోటీల్లో పాల్గొన్న ఈమె మొదట్లో ఆల్ ఇండియా రేడియోలో కూడా పాటలు పాడారు.
- 1950లో పెండ్యాల నాగేశ్వరరావు తన సినిమాకు కొత్త గాయకుల కోసం వెదుకుతున్నారు. ఆల్ ఇండియా రేడియోను సంప్రదిస్తే.. వారి వద్ద ఉన్న బాగా పాడే ఐదుగురు సింగర్స్‌ను పంపించారు. సంగీత పోటీ ద్వారా సుశీలను ఎంపిక చేసి తన సినిమాలో అవకాశం ఇచ్చారు.
- 1952లో విడుదలైన తమిళ చిత్రం 'పెత్రా తై' చిత్రంలో 'ఇధుకు అజయితతై...' అనే పాటను పాడారు. తెలుగులో 'కన్నతల్లి' పేరుతో ఆ సినిమా విడుదలైంది.
- అప్పటి నుంచి ఏవీఎం స్టూడియోస్ నిర్మించే చిత్రాలకు ఈమె పూర్తి కాల ఉద్యోగిగా మారి పాటలు పాడేవారు. ఆమె నెలవారి జీతం తీసుకునేవారు.
- సుశీలకు విభిన్నమైన శైలిలో పాడే ప్రతిభ ఉంది. ఈమె పేరిట చాలా వెబ్‌సైట్లు ఉన్నా తన అధికారిక వెబ్ సైట్ మాత్రం **www.psusheela.org.**
- ఎవరితోనైనా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తిగా సుశీలకు పేరు.
- ఎనిమిదో దశకంలోకి అడుగుపెట్టిన సుశీల 64 ఏళ్ల సంగీత ప్రస్థానంలో అత్యధిక గీతాలు పాడిన వ్యక్తిగా గత నెల 30న గిన్నిస్ బుక్ రికార్డు పొందారు.
- ఇప్పటి వరకు మొత్తం 17,695 పాటలు పాడారు. అది ఏదో ఒక భాషలో కాదు. 6 భారతీయ భాషల్లో పాడి రికార్డుకెక్కారు.
- అదే రోజు 17,633 గీతాలు పూర్తి చేసినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ రికార్డుల్లోను పేరు నమోదైంది.
- రికార్డులు పక్కన పెడితే అజరామర గీతాలతో సంగీత లోకంలో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఆమెది ఒకటే గెలుపు సూత్రం.. అదే ఆత్మ విశ్వాసం.
- వైద్యుడయిన రామ్మోహన్‌ను సుశీల ప్రేమ వివాహం చేసుకున్నారు. తన సంగీత కెరీర్ కోసం తన జీవితాన్ని రామ్మోహన్ త్యాగం చేశారని చెబుతారు గానకోకిల.
- దక్షిణ భారతదేశం గాయనిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న వారిలో లతా మంగేష్కర్ తర్వాత సుశీలే. లతామంగేష్కర్ పాటలు రేడియోలో వస్తే ఎక్కువగా వినేవారు. ఇప్పటికీ అదే ఆమెకు ఇష్టమైన వ్యాపకం.
- పెండ్యాల నుంచి ఏఆర్ రెహమాన్ వరకూ 50 మంది సంగీత దర్శకులతో కలిసి పనిచేశారు.
- తెలుగు, తమిళం, హిందీ భాషలు తెలిసినవి కావడంతో పాడటం పెద్ద సమస్య కాదు, కానీ తనకు తెలియని మలయాళంలోనూ ఏకంగా ఐదువేలు పాటలు పాడారు.
- ఆమె ఏ పాట పాడాలన్నా ఆ పాటకు సంబంధించిన సినిమాలో సన్నివేశం గురించి తెలుసుకున్న తర్వాతే పాడతారు.

- కొప్పుశెట్టి దేవరాజు

పరిచయం

డూమ్స్ డే విత్తు బ్యాంకు



ఈ భూమ్మీద అతిపెద్ద రిఫ్రిజరేటర్ ఒకటుంది. అది సహజమైంది. భూమ్మీద మొత్తం పంట తుడుచుపెట్టుకుపోతే మన మనుగడకు అదే దిక్కు. అదే డూమ్స్ డే సీడ్ వాల్ట్ అనే విత్తు బ్యాంకు. ఆర్కిటిక్ ద్వీపం స్వాల్‌బార్డ్‌లో నార్వే నిర్వహిస్తున్న ఆ సీడ్ బ్యాంకులో దాదాపు అన్ని దేశాలకు చెందిన వంగడాలు భద్రపరిచారు. 2008 ఫిబ్రవరి నుంచి మొదలైన దీని సేవల అవసరం వచ్చే ఐదేళ్లకు, యాభై ఏళ్లకు, 500 ఏళ్లకూ ఉండొచ్చు.

ప్రపంచంలో కనీవినీ ఎరుగని రీతిలో ఆహార సంక్షోభం తలెత్తడం ఖాయంగా కనిపిస్తుండటం, మాటి మాటికీ మారిపోతున్న వాతావరణ పరిస్థితుల్లో పంట భూములు ఎడారులుగా, వరద నేలలుగా విస్తరించుకుపోతుండటంతో ఈ సంక్లిష్టమైన సమస్యకు ఇప్పటికిప్పుడు పరిష్కారం దొరకడం లేదు. పారిశ్రామిక స్థాయిలో వ్యవసాయ పంథా మారడంతో జన్యు వైవిధ్యం నానాటికీ తగ్గిపోతుండటం, జన్యుమార్పిడి వంగడాల పెచ్చుమీరుతుండటంతో ఏదైనా క్రిమి దాడితో ఊహించని స్థాయిలో పంట క్షేత్రాలు నిర్జీవమవుతాయన్న భయం కూడా ఉంది. అందుకే కొంతలో కొంతైనా ఆసరా అవుతుందని ఈ గ్లోబల్ సీడ్ వాల్ట్‌ను ఏర్పాటు చేశారు శాస్త్రవేత్తలు. మంచు పర్వతం లోలోపల ఎటువంటి గడ్డు పరిస్థితుల్లోనైనా విత్తులోని జీవం పోకుండా పెర్మాఫ్రాస్ట్‌లో గడ్డకట్టించారిక్కడ. మనిషి మనుగడకు ఒక ఆధారంగా కనిపిస్తున్న ఈ సీడ్ వాల్ట్ విత్తనాలను భద్రపరిచేందుకు ప్రపంచంలోనే అతి అనుకూలమైన, క్షేమకరమైన చోటుగా గుర్తించారు. ఉత్తర ధృవానికి 1300 కి.మీ. దూరంలో ఉండే ఈ ప్రాంతంలో ఎటు చూసినా మంచు తప్ప ఇంకేం కనిపించదు. అదో మంచు ఎడారి. సాహస యాత్రికులు కూడా ఒకటికి రెండు సార్లు ఆలోచించుకునేంత దుర్గమంగా ఉంటుందా ప్రాంతం. అక్కడ మైనస్ 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు ఉంటాయి. అక్కడి మంచు వేల ఏళ్లుగా గడ్డకట్టుకుపోయింది. అక్కడి పరిస్థితుల దృష్ట్యా అది ఎప్పటికీ కరగకపోవచ్చు కూడా. సముద్ర మట్టానికి 130 మీటర్ల ఎత్తులో ఉండే ఈ ప్రాంతం వందల ఏళ్లకు అంచనాల్లో ఉన్న సముద్ర మట్టాల ముంపు లెక్కల పరిధిలోకి రాదు. ప్రపంచ యుద్ధాల సమయంలోను ఇటువైపు ఏ దేశం దాడి చూసే ప్రసక్తి లేదు. ఒక వేళ అనుకోకుండా భారీ బాంబు పడినా పర్వతాన్ని చీల్చుకుని లోపలి వాల్ట్‌ను ధ్వంసం చేసే అవకాశం చాలా తక్కువ. పర్వత ముఖద్వారంలో ఓ ఎత్తైన పటిష్టమైన కాంక్రీట్ ఎంట్రన్స్ మాత్రమే బయటకు కనిపిస్తుంది. సుమారు 130 మీటర్ల లోపలకు వాల్ట్ ఉంటుంది. ఇందులో 5 వేల జాతులకు చెందిన విత్తనాలను భద్రపరిచారు. ఓ సొరంగ మార్గం ద్వారా పర్వతం లోపలికి చేరకుంటారు. తర్వాత ఓ బస్సులో మరింత ప్రయాణిస్తే మరో ద్వారానికి చేరుకుంటారు. అక్కడ ద్వారపు తలుపులు మంచుతో గడ్డకట్టుకుపోయి కనిపిస్తాయి. దాని వెనుక ఉన్నదే కేథెడ్రల్. అందులోనే విత్తనాలు భద్రపరిచి ఉంటాయి. ప్రపంచంలోనే అతి ప్రధానమైన, అత్యవసరమైన ధామం కాబట్టే దాన్ని అలా కేథెడ్రెల్ అని పిలుస్తున్నారు. ఇందులో గాలి కూడా మైనస్ 18 డిగ్రీల సెంటీగ్రేడ్ కన్నా తక్కువ ఉష్ణోగ్రతల్లో ఉంటుంది. శరీరం ఏ కాస్త ఎక్స్‌పోజ్ అయినా కాలిపోయేంత చల్లగా ఉంటుంది. అనేక అరల్లో

ప్లాస్టిక్ కంటైనర్లు వివిధ రంగుల్లో, ట్యాగ్‌లతో బారులు కట్టి ఉంటాయి. వాటిలో ఎయిర్ టైట్ ప్లాస్టిక్ ప్యాకెట్లలో విత్తనాలు ఉంటాయి. మొత్తం ఇలాంటివి 8 లక్షల 65 వేల 871 ప్యాకెట్లున్నాయని లెక్క. వీటిలో 60 కోట్లకు పైగా విత్తనాలుంటాయి. ప్రపంచంలోని ప్రధాన ఆహార పంటల జాతుల్లోని సగంపైనే రకాలవి. భారత్, ఉత్తర కొరియాతో సహా ప్రతి ఖండానికి చెందిన దేశాలు ఇక్కడ విత్తనాల్ని దాచుకున్నాయి. ఇటీవలే సిరియా సంక్షోభంతో గోధుమ, బార్లీ, శెనగ తదితర 38 వేల విత్తన శాంపిళ్లను అలెప్పోలోని అంతర్జాతీయ ఉష్ణ మండల వ్యవసాయ పరిశోధన కేంద్రం గతేడాది వెనక్కు తీసుకుంది. మొత్తం 350 విత్తు పెట్టెల్ని ఉంచగా వాటిల్లోంచి 128 పెట్టెల్ని అతి రహస్యంగా తరలించారు. వీటి ద్వారా అతి ఉష్ణోగ్రతలకు, ఎడారి పరిస్థితులకు తట్టుకునే వంగడాలను అభివృద్ధి చేసి మధ్యప్రాచ్యంలోని ఆహార సంక్షోభానికి పరిష్కారం వెదికే పనిలో ఉన్నారు శాస్త్రవేత్తలు. వీటిని లెబనాన్, మొరాకోకు తరలించి డూప్లికేట్లను చేసి మధ్య ప్రాచ్య కర్షకులకు అందించారు. యుద్ధ సంక్షోభ పరిస్థితుల వల్ల తొలిసారిగా ఓ దేశం విత్తనాలను వెనక్కు తీసుకున్న సందర్భమిది. ఇదే ఈ సీడ్ వాల్ట్ అవసరాన్ని గుర్తెరిగేలా చేసింది. కేవలం విత్తనాలే కాదు అతి అరుదైన మొక్కల రకాల్ని కూడా ఇక్కడ కొన్ని దేశాలు ఉంచాయి. వీటిని బ్యాక్ అప్‌కు బ్యాక్ అప్‌గా వాడుతుంటాయి. ఈ సీడ్ బ్యాంకులో పనిచేసేవారికి ఎక్కడ వసతి అని ఆలోచిస్తున్నారా... దగ్గరలోని లాంగియర్‌బైన్ అనే నివాస ప్రాంతం ఉంది.

–జే

కార్టూన్ పంచ్



చైర్



అప్పయ్య: హైదరాబాద్ కి ఏసి చైర్ కార్‌లో ఒక టికెట్ బుక్ చేస్తారా?

బుకింగ్ క్లర్క్: సీట్లు ఖాళీ లేవండీ..?

అప్పయ్య: మీరు టికెట్ ఇవ్వండి చాలు సీటు నేను ఇంటి దగ్గర నుండి తెచ్చుకుంటా

బుకింగ్ క్లర్క్: ఆ........!!!!!

లిప్ స్టిక్



డాడీ: ఏరా ! అమ్మ.. ఈ రోజు అలా మౌనంగా కూర్చొని వున్నదెందుకూ?

కొడుకు: ఏం లేదు డాడీ.. నా వల్ల చిన్న తప్పు జరిగింది

డాడీ: ఏమయిందిరా?

కొడుకు: అమ్మ లిప్స్టిక్ ఇవ్వమంటే నేను పొరపాటుగా ఫెవిస్టిక్ ఇచ్చా మరి

డాడీ: ఆ......????

వంటకం



భార్య: ఒక నెల రోజులు నేను మీకు వంట చేసి నా చేతులతో వడ్డిస్తే నాకు ఏమిస్తారు?

భర్త: ఎల్ఐసి వాళ్ళు నా ఇన్సూరెన్స్ డబ్బులు ఇస్తారు





కావేరి గోపాల కృష్ణన్

కామిక్ కల్చర్



దినపత్రిక చేతికందితే కొందరి వేళ్లు చరచరా పేజీలు తిరగేసి సూటిగా కామిక్ స్ట్రిప్ మీదకు చేరుకుంటాయి. కొంత హాస్యం, కొంత సెటైర్, కొంత సగటు జీవి అమాయకత్వం కలగలసి ప్రపంచ రాజకీయాల నుంచి పర్యావరణం వరకు, జీవన విధానం నుంచి సామాజిక సమస్యల వరకు, లింగ వివక్ష నుంచి జాతి వివక్ష వరకు అన్నింటికీ ఇల్లస్ట్రేషన్స్‌తో స్ట్రోక్ ఇచ్చేస్తాయి కామిక్ స్ట్రిప్స్. అవి ఇప్పుడు ఇంటర్‌నెట్‌లో వెబ్‌కామిక్స్‌గా మరింత వినూత్నంగా మరింత వేగంగా పాఠకుల హృదయాల్లో చొరబడుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యి హల్‌చల్ చేస్తున్నాయి. వీటిని నిరసనాస్త్రాలుగా సంధిస్తూ స్పందిస్తున్న కుర్ర సృజనకారులెందరో.

- అజయ్ కుమార్ వారాల

9502395077

ఊసుపోకో, వేరే ఊసనేదే లేకుండానో సామాజిక మాధ్యమాలను ఎగాదిగా చూస్తుంటారు. వాటిల్లోని గుట్టలకు గుట్టలు పోస్ట్‌ల్లో మిత్రుల యాత్రలు, సన్నిహితుల పుట్టిన రోజు చిత్రాలకు లైక్‌లు కొట్టి కొట్టీ బోర్ కొట్టేస్తుంది. మధ్యలో ప్రపంచ రాజకీయాలు, వింత ఘటనలు, ఇబ్బడిముబ్బడి కొటేషన్లు వగైరా వగైరాల గురించి గుక్కతిప్పుకోని సమాచారాన్ని చదివి చదివి తల తిరిగిపోతుంది. ఇంతలో ఓ కామిక్ స్ట్రిప్ కళ్లబడి చటుక్కున నవ్వు తెప్పించేస్తుంది. బుర్రను రిఫ్రెష్ చేస్తుంది. ఒకప్పుడు కామిక్ పుస్తకాలు, గ్రాఫిక్ నవలలు చదివిన తరం తేలిగ్గా కనెక్ట్ అయిపోతారు. క్షణాల మీద పరుగెత్తే ఈ తరానికి అంతంత కంటెంట్ కాకుండా ఒక్క ఇల్లస్ట్రేషన్‌తో వ్యంగ్యపు స్ట్రోక్‌లివ్వడంతో త్వరగా కనెక్ట్ అయిపోతున్నారు.

వెబ్‌కామిక్స్‌గా రెండు దశాబ్దాల క్రితం ప్రస్థానం మొదలెట్టిన ఈ కామిక్ స్ట్రిప్‌లు, ప్యానెల్స్ దినపత్రికల పేజీలు దూకి ఇప్పుడు నెట్టింట వైరల్ అయిపోతున్నాయి. కేవలం వీటి సైట్లనే చూసే అభిమానులకు కొదవు లేదు. ఔత్సాహిక సృజనకారులకు ఓ వేదికనివ్వడంతో పాటు అన్ని సంఘర్షణలపై సునిశితంగా వ్యంగ్యాన్ని సంధిస్తూ నవ్వుల విందుకో వేదికగాను వెబ్ కామిక్స్ మారాయి. ఈ వినూత్న బొమ్మల కళా లోకంలోకి అడుగేస్తే పొట్ట చెక్కలవ్వాల్సిందే. అలానే కాస్త సమాజ తీరు, గమనంపై వాస్తవాలు కళ్లెదుట కదలాడతాయి. గమ్మత్తైన చిత్రాలతో మరచిపోకుండా ప్రపంచ విషయాలపై ఎరుకనిస్తాయి. వీటి కోసమే రీడర్లున్నారా అని నెత్తిన వేలు పెట్టుకు ఆలోచిస్తే అదే పోజులో ఆలోచించే వారి మీద మరో కామిక్ సెటైర్ సామాజిక మాధ్యమాల్లో తెగ తిరిగేస్తది. అవును ఇప్పుడు ట్రెండ్ మారింది. సామాజిక మాధ్యమాల్లోనే కాపురాలు పెట్టేస్తున్న యువత కోసం వెబ్ కామిక్స్ కన్ను గీటుతున్నాయి. ముఖ్యంగా యువ కళాకారులు ఈ వెబ్‌కామిక్ కళర్స్‌ను చిలకరిస్తున్నారు. కేవలం సినిమా రివ్యూలను కూడా కామిక్ స్ట్రిప్స్ రూపంలో అసలు సిన్మా కన్నా మరింత ఆసక్తికరంగా చిత్రిస్తున్న లోకల్ ఆర్టిస్టులున్నారు. ఎంత పెద్ద రాజకీయ కోణాన్నైనా చిన్న గీతతో తేల్చేస్తున్న సోలో కళాకారులున్నారు. వర్డ్‌ప్రెస్, బ్లాగులు, ఫేస్‌బుక్, టంబ్లర్

లేదా ప్రత్యేక వెబ్‌సైట్ల ద్వారా తమ ప్రతిభకు కాన్వాస్ చేసుకుంటున్నారు. కొందరిది వేరే వృత్తి. కొందరు ఇదే వృత్తిలో ఉన్నా రిలీఫ్ కోసం స్పెషల్ ప్యానెల్స్ పెట్టేసుకుంటున్నారు. సీరియస్ హాబీలో సిన్సియర్‌గా అప్‌డేట్లు ఇచ్చేస్తున్నారు. కొన్నేళ్లపాటు తెగ లైక్‌లు కొట్టించుకుని తర్వాత గ్యారేజీలో పడిన వెబ్ కామిక్స్‌ను మళ్లీ ప్రారంభించాలని ఈ-మెయిల్స్‌తో గోల పెడుతుండటంతో అలైన్‌మెంట్లు సరిచేసుకుని వస్తున్నవి ఉన్నాయి. ఇల్లస్ట్రేషన్స్ ఓ ఎత్తయితే కొన్ని మాటల్లో పండే డైలాగ్స్ మరో ఎత్తు. ఒక్క కార్టూన్‌తో పిక్చర్ అంతా చూపించేవి ఓ రకం.. డైలీ సీరియల్‌లా ప్యానెల్స్ అంతా నిండిపోయి పొట్ట చెక్కలు చేసేవి మరికొన్ని. ఫెమినిజమ్, రాజకీయ నిజమ్ ఇలా ఒక్కో ఇజమ్‌పై ఒక్కో మేనరిజమ్‌తో నవ్వుల కళను గ్లామరైజ్ చేసేస్తున్నాయి. అంశాలపై పదునైన విమర్శల్ని సంధించే వీటి గ్రామర్‌లోను డెప్త్ చాలా ఎక్కువ ఉంటుంది. కొందరు వెబ్‌కామిక్స్‌ను ఓ సంపాదన మార్గంగా చూసుకుంటే, కొందరు వ్యాపకంగా గీసేస్తున్నారు. మరి కొందరు ఓ ఉద్యమంగా మలుస్తున్నారు. ఎవరెలా ఉపయోగించినా వాటిల్లో ఉండే సందేశం మాత్రం పాఠకుల హృదయాల్ని తడుతున్నాయి.. మెదళ్లను ఆలోచింపజేస్తున్నాయి. ఒక్కోసారి శృతి మించి తీవ్ర విమర్శల పాలై అప్పటి వరకు వచ్చిన ఫేమ్ అంతా ఒక్క స్ట్రిప్‌తో చెదిరిపోయిన ఆర్టిస్టులున్నారు. ఒక్క స్కెచ్‌తో తెగ పాపులారిటీ సంపాదించి షేర్‌ల మీద షేర్‌లు తిరిగేసి ఒక్క రాత్రికే లైమ్‌లైట్‌లోకి వచ్చి కొత్త ఎపిసోడ్ మొదలెట్టే వారున్నారు.

మొసలి.. పులి.. కలిస్తే

'నీటిలో మొసలి, నేలపై పులి' వినడానికే నవ్వు తెప్పించేలా ఉన్న ఇది ఇంగ్లిష్ మాటల్లో సంచలనం సృష్టించిన 'క్రొకడైల్ ఇన్ వాటర్, టైగర్ ఆన్ ల్యాండ్' అనే వెబ్‌కామిక్. దీని రూపకర్తలు వారి నిజ అస్తిత్వాలతో ఎక్కడా కనిపించరు, వినిపించరు. వారి కామిక్సే వారి ఐడెంటిటీ. నిర్వహించేది ఇద్దరని తెలుసు గానీ వారు ఆడ, మగో తెలీదు. అసలు వారి దాడి అంతా కూడా ఇలాంటి సంకుచిత మనస్తత్వాలపైనే. లింగ, వర్ణ బేధాల లెక్కల్ని తేలుస్తున్నారు ఈ కామిక్ పుస్తక ప్రియులు. వారి పేర్లు కూడా కామిక్ పుస్తకాల్లో మాస్కులు ధరించి కనిపించే కామిక్ హీరోల మాదిరే పెట్టుకున్నారు. అదే మాస్క్‌డ్ అవెంజర్స్. వీరిద్దరికీ ఏ అంశం మీద ఎపిసోడ్‌లు రన్ చేయాలనే దానిపై ఓ పట్టాన విషయం తేలదు. కానీ చివరకు సర్దుకుని ర్యాండమ్‌గా సెటైర్లను ట్రాక్ ఎక్కించేస్తారు. ప్రతి సోమవారం అప్‌డేట్ చేస్తూ ఎప్పటికప్పుడు సరికొత్త వ్యంగ్యాస్త్రాలకు పెన్సిళ్లను పదును పెడుతుంటారు. 2010 సెప్టెంబర్‌లో మొదలైన వీరి వెబ్‌కామిక్స్‌లో జనం, ఘటనల్ని హైలెట్ చేస్తుంటారు. చుట్టూ ఉన్న వ్యక్తుల స్వభావాలను కామిక్స్‌లో కేరెక్టర్లకు తగిలించి సునిశిత హాస్యాన్ని జొప్పిస్తారు. లేదా దిన పత్రికల్లో అంతంత అక్షరాలతో లాగి కొట్టే ఇష్యూలపై స్పందిస్తారు. ఎడిటోరియల్ పేజీల్లో పాఠకుల స్పందనల్ని విశ్లేషించి ఎపిసోడ్‌లను రన్ చేస్తారు. ఒక్కోసారి ఏ అంశంపై గీతలు గీయాలో తెలీక ఇబ్బంది పడ్డ సందర్భాలున్నాయని కామిక్స్‌తోనే చెప్పేస్తారు. టీవీ సెట్లు, మైక్రోఫోన్లు కూడా కేరక్టర్లే. వస్తువుల స్థానాలు, కోణాలను చక్కగా ఉపయోగించుకుని విషయాన్ని చెప్పేస్తారు. మాటల్ని పొందిగ్గా వాడుకుని చిత్రాలతో ఎక్కువగా మాట్లాడిస్తారు. కొన్ని ఇల్లస్ట్రేషన్లలో కొన్ని ఎక్స్‌ట్రాలను వదిలేస్తారు. మేధావి పాఠకులకు అవి పెర్క్స్ అన్నమాట.

రాయల్ లుక్‌లో..

మొఘల్ చిత్తరువులతో ఫెమినిజాన్ని ఒలికించడమెలా అంతుబట్టిందో కానీ 'రాయల్ ఎగ్జిస్టెన్సియల్స్' వెబ్ కామిక్స్ వేసే సెటైర్‌కు గిర్రున తిరగాల్సిందే. పాతకాలం నాటి మొఘల్ చక్రవర్తులు వారి ఆస్థానం చిత్తరువులే వీరి కేరెక్టర్లు. రెండేళ్ల నుంచి ఎగ్జిస్ట్ అవుతున్న ఈ వెబ్‌కామిక్స్ ఏ విషయంలోను అడ్జస్ట్ అవదు. రాజకీయాలు, వ్యక్తిగత విషయాలు, చివరకు ఫిలాసఫీ దుమ్ము కూడా దులిపేస్తాయి. చెత్త ఆలోచనలు, సిద్ధాంతాలపై పెన్సిల్‌ను దూస్తాయి. అందమైన భారతీయ మినియేచర్ పెయింటింగ్‌లతో కనువిందు చేస్తూనే మింగుడు పడని విషయాల్ని తేలిగ్గా చెప్పేసి ఆలోచనలో పడేస్తాయి. ఆర్తి పార్థసారథి, చైతన్య కృష్ణన్‌లు వేసే ఈ బుల్లి కామిక్స్ బోలెడంత జ్ఞానాన్ని స్తాయని రీడర్లు చెబుతుంటారు. ఫాలోయింగ్ కూడా ఎక్కువగానే ఉంటోంది. ప్రతి శుక్రవారం అప్‌డేట్ అయ్యే ఈ వెబ్‌కామిక్స్ రూపం ఎత్తింది ఆర్తి, చైతన్య అభిరుచిల కలిసొచ్చే. కామిక్స్, గ్రాఫిక్ నవలలంటే వీరిద్దరికీ ప్రాణం. ఇద్దరూ కలసి ఫలానా దీమ్యా ఫిల్మ్స్ సంస్థను ఏర్పాటు చేశారు. ఓ రోజు డేవిడ్ మళ్కీ కామిక్ స్ట్రిప్ క్యూ వీరి కంటబడింది. వండర్ మార్క్ పేరిట ఆయన వింటేజీ ఫొటోలను ఇప్పటి సమస్యలకు లంకె వేస్తూ సంచలనం సృష్టించారు. ఆ పంథాలోనే వీరు కామిక్స్‌ని వేయడం మొదలెట్టారు.



ఆర్తి పార్థసారథి

పచ్చటి హాస్యం

మక్కికి మక్కీ అనువాదం చేసేస్తే రోహన్ చక్రవర్తి వెబ్‌కామిక్ 'గ్రీన్ హ్యూమర్' అర్థమిలా నవ్వు తెప్పిస్తుంది మరి. కానీ ఆ నవ్వు వెనుక ఓ పెను సమస్య బాధ కనిపిస్తుంది. ప్రకృతిపై మనిషి దాడిపై చురకలు అంటిస్తాయి రోహన్ గ్రీన్ కామిక్స్. పర్యావరణ పరిరక్షణ కోసం బిగ్గర గొంతుతో ఘర్షణ పడే శైలితో సాగుతున్న ఓ కామిక్ ఉద్యమం అనొచ్చు. రోహన్ ఇల్లస్ట్రేషన్స్ అన్ని కూడా పాఠకుల హృదయాల్ని గెలుచుకుంటున్నాయి. ప్రకృతి ప్రేమికులు ఫ్యాన్స్ అయిపోతున్నారు. మూడేళ్ల పాటు బెంగళూర్‌లో యానిమేషన్ డిజైనర్‌గా పనిచేసిన రోహన్ దాన్ని విడిచిపెట్టేసి పూర్తిగా గ్రీన్ హ్యూమర్‌కే అంకితమయ్యాడు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ కార్యక్రమాలు, ప్రచారాలకు తన పెన్సిల్‌ను అరగదీస్తున్నాడు. 2014 సెప్టెంబర్ నుంచి గ్రీన్ హ్యూమర్‌ను తెగ పండించేస్తున్న రోహన్ వెబ్ కామిక్స్ వెంటబడిన తొలి రోజుల్లో దేని మీద కామిక్స్ వండి వార్చాలో అర్థం కాలేదు. అనేక అంశాలు ఉక్కిరిబిక్కిరి చేసేసేవి. డెంటిస్ట్‌గా స్థిరపడదామనే ఆలోచన చేసి ప్రయత్నం కూడా చేశాడు. కానీ క్రియేటివ్ ఇచ్ కుదురుకోనివ్వలేదు. ఆ మధ్య ఎక్కువగా వచ్చిన పర్యావరణ కథనాల ద్వారా ప్రకృతిపై మానవుని ఫుట్ ప్రింట్స్ చేస్తున్న దారుణ



వాస్తవాల్ని తెలుసుకుని దిగమింగుకోలేకపోయాడు. అందుకే పూర్తిగా పచ్చదనంపై పడ్డాడు.

ఎకసెక్కాలే సార్క్యానామిక్స్

కామిక్ ఆర్టిస్ట్‌గా కన్నా రచయితగా స్థిరపడాలనుకుంటున్న గురుదేవ్ కల్లహల్లీని అతడి సార్క్యానామిక్స్ వదలడం లేదు. ఏ వారానికి ఆ వారం పక్కన పెడదామనుకున్న ఆలోచనలు ఊరకుండనీయడంలేదు. అందుకే రచనల కన్నా వెబ్ కామిక్స్‌తోనే ఫాలోయింగ్ పెంచుకున్నాడు. అసలీ ఐడియా ఇచ్చింది కూడా తోటి బ్లాగరే. చిన్న పిల్లల తొలి కంప్యూటర్ కేన్వాస్ ఎమ్మెస్ పెయింట్‌లో చిలికేసిన స్కెచ్‌ల్నే సరదాగా మిత్రులకు చూపిస్తే అవి తెగ నచ్చేసి మరిన్ని అడిగేశారట. అలా సార్క్యానామిక్స్ వెబ్‌కామిక్స్‌కు ప్యానెల్స్ సర్దాల్సి వచ్చింది. గురుదేవ్ దిన పత్రికలు చదువుతున్నపుడే, వారంతంలో ఓ లాంగ్ రైడ్‌కెళ్లినప్పుడో తళుక్కున బుర్రలో కామిక్ స్ట్రిప్‌లు మెరుస్తాయని చెబుతాడు. అవి సన్నిహితుల్ని మెప్పిస్తాయనుకుంటే స్కెచ్ పెన్ కదులుతుంది. చాలావరకు విభిన్న అంశాలకే ప్రాధాన్యతనిస్తాడు గురుదేవ్. ఇంతకు ముందు పేలని సెటైర్లకే అవకాశం కల్పిస్తాడు. వెబ్‌కామిక్స్ ద్వారా సంపాదనపై ధ్యాస లేకపోవడంతో ఏ ఎడిటోరియల్ అడ్డుగోడలు లేకుండా స్ట్రయిట్ సెటైర్ వేసేస్తాడు. ఒక లాజిక్ కూడా పట్టేశాడు. జనాలు వాళ్లపై సెటైర్ కాకపోతే ఎవరి మీద వేసినా హిస్టీరియా వచ్చినట్టు నవ్వుల్లో ఊగిపోతారు. ఆ విషయం వరకు జాగ్రత్త పాటిస్తే చాలు పాపులారిటీకి కొదవు ఉండదనేది అతడి అభిప్రాయం.

ఘనంకాదన్న ఘనుడు

నాలుగేళ్ల క్రితం వరదలా పొంగుకొచ్చిన ఇండియన్ వెబ్‌కామిక్స్‌లో చాలావరకు మిస్సయిపోయాయి. అదో వ్యాపకంగా తీసుకున్న వారు తర్వాత వారి వృత్తి ఉద్యోగాల్లో పడిపోయి

అశ్రద్ధ చేసేసినవే ఇవన్నీ. ఇలాంటి వాటిలో కృష్ణ సదాశివమ్‌కు చెందిన అన్‌క్యూబ్‌డ్ కూడా ఒకటి. అయితే మళ్లీ ఇది రొటీన్ లైఫ్‌పై సెటైర్లు వేయనుంది. అమెరికాలో స్థిరపడిన కృష్ణ తంపా మీడియా ఆర్ట్స్ అండ్ యానిమేషన్ డిపార్ట్‌మెంట్‌లో పూర్తికాల బోధకుడిగా పనిచేస్తున్నాడు. రాత్రుళ్లు మాత్రం తన వెబ్‌కామిక్స్ కోసం కేటాయించేవాడు. 2007లో మొదలైన అన్‌క్యూబ్‌డ్ ఆ తర్వాత పీసీ వీసీస్ పేర్లతో తన ఇల్లస్ట్రేషన్‌ను అందరితో పంచుకునేవాడు. తన నిత్య జీవితంలో కుటుంబంతో ముఖ్యంగా తన గారాల పట్టి కూతురితో అనుభవాల్ని చక్కగా బొమ్మల్లో నిలిపి కాస్తంత హాస్యం తగిలించేవాడు. తన పాత్ర మీద తానే వ్యంగ్య బాణాలు సంధించుకుంటూ ఎదుటి వారిని నవ్వించేవాడు. అయితే 2011 తర్వాత అంతగా అప్‌డేట్లు ఉండేవి. కాదు ఇప్పుడు అతడి కూతురికి 8 ఏళ్లు వచ్చేసి తాను వెబ్‌కామిక్స్‌ను అర్థం చేసుకుని నవ్వేయగలదు కూడా. కానీ ఊపిరి సలపని ఫ్రీల్యాన్స్ పనుల వల్ల కాస్త బద్ధకం ప్రదర్శించడంతో తన ప్రతిభను చూపి పాపను మెప్పించే అవకాశం రాలేదు. అందుకే మళ్లీ తన అన్‌క్యూబ్‌డ్‌ను తెరిచే పనిలో పడ్డాడు. అందుకు ఆ వెబ్‌కామిక్ అభిమానులు కూడా క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఖర్చులకు కాస్త సాయపడేందుకు సిద్ధమవుతున్నారు. అన్‌క్యూబ్‌డ్‌కు అంత ఫాలోయింగ్ ఎందుకంటే 1970, 80ల్లో అమెరికాలో పెరిగిన భారతీయ పిల్లల అనుభవాలు నవ్వులు పూయించేవి. అవి కృష్ణకు బాగా తెలుసు. చాంతాడంత ఉండే భారతీయుల పూర్తి పేర్లు, ఆచారాలు, పద్ధతులు, వేషధారణ అంతా కూడా అక్కడ కొత్తగా ఉండేది. అప్పట్లో అంత అలవాటు కాలేదు. కృష్ణ కూడా సగం భారతీయత, సగం సగటు అమెరికన్‌లా వింతైన అనుభవాలతో అనేక జ్ఞాపకాల్ని వెనకేసుకున్నాడు. వీటిని తన చిన్నారికి వివరంగా చెప్పేందుకు వెబ్‌కామిక్స్‌ను వాడుకున్నాడు. చిన్నారే కాదు మిగతా వాళ్లు కూడా తెగ ఎంజాయ్ చేశారు వాటిని చూసి. ఓ రకంగా అతడి బొమ్మలు అక్కడి ఎన్నారైల జీవితాల తీరును కళ్లకు కడతాయి.. కొంచెం హాస్యం కలిపి. ఇక పీసీ వీసీస్ విషయానికొస్తే అది రోజురోజుకు మారిపోతున్న కంప్యూటర్ ప్రపంచంపై సెటైర్లను మరీ విసురుగా వేసేందుకు ఉపయోగిస్తున్నాడు. సోమ, బుధ, శుక్రవారాల్లో కచ్చితంగా ఏదో ఒక పంచ్ పడుతుంది.

నిద్రలేని కళ

చేయాలి కదా అని కామిక్స్‌ను జీవితాంతం ఏదో అలా వేసేయను. ఆ పనిని ఎంతో ఇష్టంగా చేస్తాను అంటుంది కావేరీ గోపాలకృష్ణన్. బెంగళూర్ నుంచి కామిక్ లోకం తలుపు తడుతున్న కావేరీ ఓ ఫ్రీల్యాన్స్ ఇల్లస్ట్రేటర్. సొంత కథల్ని నలుగురికీ ఆసక్తిగా చెప్పాలని చిన్నప్పటి నుంచి అనుకున్న ఆమె నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఏదో ఒక సంస్థలో ఉద్యోగం సంపాదించాలని కాకుండా స్వతహాగా తన గీతల్ని వేసుకోవాలని గట్టి నిర్ణయమే తీసుకుని అందరికీ 'స్లీప్‌లెస్ సమ్మర్', 'స్లీప్‌లెస్ కామిక్స్' నిద్ర లేని వేసవి సంగతులంటూ వెబ్‌కామిక్స్ మొదలెట్టింది. వీటినే ఓ పుస్తకంగా కూడా తీసుకొచ్చింది. చెన్నై, మైసూర్, అహ్మదాబాద్ వంటి నగరాల్లో పెరిగిన ఆమె వాటి మధ్య విభిన్నతల్ని బొమ్మల్లోకి మారుస్తోంది.

చిన్నప్పటి నుంచే ఆర్టిస్ట్ కలల్ని కనేది. ఎనిడ్ బ్లైటన్, రోల్డ్ డాహ్‌ల్‌లా సొంతంగా కథలు రాసుకుని, వాటికి సొంతంగా గీతలు వేసుకోవాలనే కాంక్షతో పెద్దదైంది. చివరకు అనుకున్నట్టే ఇష్టమైన రంగంలో స్థిరపడింది. ఇంట్లో పెరిగే పిల్లులు, ఆడుకునే బొమ్మలే ప్రధాన పాత్రలుగా వెబ్ కామిక్స్‌ను కొన్ని వేసింది. ఆర్తి పార్థసారథితో కలిసి 'రాయల్ ఎగ్జిస్టెన్షియల్స్'కు కూడా పనిచేసింది. మానవత, అడల్ట్ విషయాలపై స్కెచెస్ వేయాలని ప్రయత్నిస్తోంది. గ్రాఫిక్ నవలల ద్వారా కామిక్స్‌తో కలబోసిన తన కథల్ని ప్రచురించాలనేది ఆమె కల.

ఎన్నెన్నో.. కుంచె విల్లులు

రాజేష్ రాజమణి 'ఇన్‌ఎడిబుల్ ఇండియా' వెబ్ కామిక్స్ రాయల్ ఎగ్జిస్టెన్షియల్స్‌ను పోలి ఉంటాయి. ప్రత్యేకత ఏమిటంటే మొఘల్ వర్ణచిత్రాలే కాకుండా రాజా రవివర్మ చిత్తరువుల్ని కూడా అరువు తీసుకుంటాడు వెబ్ కామిక్స్ కోసం. మాట్లాడే స్వేచ్ఛ గురించి, మరణ దండనపై ఇలా పలు రాజకీయ, సామాజిక అంశాలపై రాజేష్ సున్నితంగా స్పందిస్తాడు. ఆర్థిక రంగంపై కూడా తనదైన శైలిలో పెయింటింగ్ వాడతాడు. ప్రియేష్ త్రివేది 'ఆదర్శ్ బాలక్' 90ల్లోని వాటర్ కలర్స్ మాదిరి బొమ్మలతో ఆకట్టుకుంటుంది. వ్యసనాలతో పాటు అనేక వ్యక్తిగత విషయాలపై పొట్ట చెక్కలయ్యేలా ఆదర్శాలను వల్లెవేస్తాడు. ఇక ఢిల్లీ నుంచి కామిక్స్ పండిస్తున్న సాద్ అఖ్తర్ 'ఫ్లై యూ ఫూల్స్' ఆధునిక జీవితంలోని పైత్యాన్ని అందమైన ఫొటో కొలేజ్‌తో కళ్లకు కడతాడు. ప్రతి రోజు మనకు ఎదురయ్యే వెరైటీ వ్యక్తుల వెర్రి చేష్టల్ని ఎక్కువగా అతడి వెబ్‌కామిక్స్ ప్రతిబింబిస్తాయి. అలాగే పుణెకు చెందిన సాహిల్ రిజ్వాన్ బాలీవుడ్ సినిమాలపై 'ది విజిల్ ఇడియట్' పేరిట కామిక్ స్ట్రిప్‌లతో రివ్యూలు రాస్తాడు. అసలు సినిమాల కన్నా ఇతగాడి స్టోరీబోర్డులు చాలా వినోదాన్ని పంచుతాయి. తిక్క సన్నివేశాలు, అర్థం లేని పాటలు, వెగటు పుట్టించే కామెడీ, దేవుడా అనిపించే యాక్షన్‌ను ఇలా ప్రతి డిటెయిల్‌ను చీల్చి చీల్చి తన కామిక్స్‌తో చెలగాటమాడి రివ్యూ వేస్తాడు. అభిమాన తారలంటే వెర్రితనంతో ఊగిపోయేవారు మాత్రం వీటి చూసి తట్టుకోలేరు. అంత ఇబ్బంది పెట్టేలా రివ్యూలుంటాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 100 ఏళ్లకు ఎలా ఉంటుందనే దానిపై చెన్నైకు చెందిన యానిమేటర్ రాహుల్ విక్రమ్ 'ఇండియా 2047' వెబ్‌కామిక్స్‌తో ఆకట్టుకున్నాడు. వేరే ప్రాంతాల్లో, దేశాల్లో చదువుకులకు, ఉద్యోగాలకు పోయి తిరిగి ఇంటికి చేరే నేటి భారతీయ యువత గురించి సిద్ధార్థ్ సేన్ గుప్తా, అర్జున్ జస్సాల్‌ల 'హోమ్‌వార్డ్స్', గ్రహాంతర వాసులు, జీవనంపై ఆసక్తి ఉన్నవారి కోసం శ్రీజిత బిశ్వాస్ సైకెడిక్ కామిక్ టావ్, భక్తి ముసుగులో దోచుకునే దొంగస్వాముల ఆధ్యాత్మికతకు వాతలు పెట్టిన 'ది టెస్టిమోనియల్ కామిక్స్', దినచర్యల్లో తప్పొప్పులపై 'ది గార్బేజీ బిన్', జాతి వివక్షపై దల్బీర్ సింగ్ 'సిఖ్ పార్క్', స్త్రీ వివక్షపై రచిత 'శానిటరీ ప్యానెల్స్', ఊహాతీత ప్రపంచంలోకి మోసుకెళ్లి వాస్తవ ప్రపంచంలోని సమస్యల్లాంటివే మరింత ఆసక్తికర నేపథ్యాలతో కల్పించే మాంగా శైలి జూజైల్ హోమావజీర్ వేసే 'ది బీస్ట్ లీజియన్'... ఇలా ఒక్కో అంశం లేదా ప్రతి అంశంపై కామిక్స్‌తో స్పందిస్తున్న ఇల్లస్ట్రేటర్లెందరో. స్థానిక భాషలు, యాసల పదాలు, పదబంధాల్ని ఆంగ్లంతో జోడించి వీరు రాసే చిన్న చిన్న వాక్యాలు చాలా స్ట్రయికింగ్‌గా ఉంటాయి. పంచ్ విసిరే పన్‌లు కలిసి చిత్రాలకు విచిత్రమైన అర్థాల్నిస్తాయి.

1990కు ముందు టీవీల రంగప్రవేశానికి ముందు గ్రాఫిక్ నవలలు, కామిక్ పుస్తకాల జోరు ఎక్కువగా ఉండేది. 1985లో అమెరికాకు చెందిన ఎరిక్ 'మోన్‌స్టర్' మిల్లికిన్ అనే కామిక్ కళాకారుడు తొలిసారిగా 'విజర్డ్ ఆఫ్ వోజ్'కు పేరోడీగా 'విచెస్ ఇన్ స్టిచెస్' అనే పేరిట వెబ్‌కామిక్స్‌ను పరిచయం చేశాడు. విదేశాల్లో విపరీతమైన క్రేజ్ పుట్టిన చాలా కాలం తర్వాత అంతర్జాల మాయాజాలం వల్ల ఇక్కడ పదేళ్ల క్రితం నుంచి మరింత వేగంగా, ఉధృతంగా వెబ్‌కామిక్స్ ప్రవాహం పెరిగింది. సామాజిక మాధ్యమాల వల్ల వీటి మైలేజీ మరింత ఎక్కువైంది. ఇది యువ కళాకారులకు ఎక్కడ లేనంత వెసులుబాటు కల్పిస్తోంది. ఒక్క కామిక్ స్ట్రిప్ హిట్టయినా చాలు మంచి పేరు వచ్చేస్తోంది. ముఖ్యంగా వాటి దగ్గరి సృజనాత్మక రంగాల్లో వారి కెరీర్‌లకు బాగా ఉపయోగపడుతోంది. పబ్లిషింగ్ కోసం ఎదురు చూసే రోజులు పోయి ప్రపంచవ్యాప్తంగా వైరల్స్‌గా విజృంభిస్తున్న క్షణాలొచ్చేశాయి. ✦



రోహన్ చక్రవర్తి

గురుదాస్ కల్లహల్లి

గల్ట్ రేజయితే.. అంతే..

వెబ్‌కామిక్స్ అనగానే ఆంగ్లానికే పెద్ద పీట వేస్తారు. ఎందుకంటే ప్రపంచంలో ఏ మూలన వారికైనా కాస్తో కూస్తో పరిచయం, ప్రవేశం ఉన్న భాష గనుక. అయినా మాటలు తక్కువే ఉండటంతో గ్రామర్ సమస్య లేకుండా ఇల్లస్ట్రేషన్ గ్లామర్‌తో లాక్కొచ్చేస్తారు. అరె మరి మన తెలుగు వెబ్ కామిక్స్ లేవా అంటే వెంటనే చురుక్కుమంటుంది గల్ట్ రేజ్. అచ్చమైన మన గల్లీ తెలుగుతో సంభాషణలకు కొదవు ఉండదు. ఒక్కోసారి ఆంగ్లంలోనే తెలుగు మాటల్ని రాస్తే.. మరోసారి తెలుగు అక్షరాలే కళకళలాడుతాయి. ఉత్తరాదిన ఐఐటీ క్యాంపస్‌లలో గల్ట్ అని తెలుగువారిని గేలి చేసే బ్యాచులుంటాయి. ఆ పదాన్ని చులకనగా తీసుకోకుండా దానికో ప్రత్యేక గుర్తింపు, హోదా, మర్యాద, మన్నన ఇలా చెప్పుకుంటూ పోతే అదో గొప్ప అస్తిత్వంగా మార్చేసుకున్నారు విద్యార్థి హీరోలు తమ ప్రతిభతో. అదే పదాన్ని వాడుకుని గల్ట్ రేజయితే ఎలా ఉంటుందో అన్నట్టుగా ఈ వెబ్ కామిక్స్ నడిపిస్తున్నాడు మోటూరి అభిరామ్. కేవలం క్యాంపస్ విషయాలకే కాదు సొంతింట్లో తెలుగోడి గోల ఎలా ఉంటుందో కూడా చక్కని బొమ్మల్లో చూపిస్తారు వీటిల్లో.

శ్రద్ధా కపూర్‌కు నటిగా ఆషికీ-2, డ్యాన్సర్‌గా ఎబిసిడి-2 రెండు రెట్లు క్రేజ్ పెంచేశాయి. ఇప్పుడు 'బాగీ'లో ఫైట్‌లతో మరింత క్రేజీ కానుంది. 'లవ్ కా ది ఎండ్' (2011) చిత్రంతో తొలి లీడ్ రోల్‌లో నటించిన శ్రద్ధాపై అంత అంచనాలు ఉండేవి కావు. కానీ 'తుమ్హీ హో' అంటూ అందరి హృదయాలను గుప్పిట్లోకి లాక్కుంది ఈ ఆరోహి. శక్తి కపూర్ కూతురుగా కన్నా శ్రద్ధాగానే తనకంటూ ఇమేజ్ సృష్టించుకుంది.

ఆరోహి ఆరోహి

స్టార్

- శ్రద్ధా తల్లి శివాంగి మరాఠి, తండ్రి శక్తి కపూర్ పంజాబీ.
- ముంబైలో పుట్టి పెరిగిన శ్రద్ధ బోస్టన్ యూనివర్సిటీ డ్రాపౌట్. కాలేజీలో టాపర్ అయినా కేవలం నటనపై వ్యామోహమే ఆమెను సినిమాల వైపు మళ్లించింది.
- శ్రద్ధా చిన్నతనంలో శక్తి కపూర్ సినిమా పాత్ర వేషంతోనే ఇంటికి సర్‌ప్రైజ్ చేసేవాడట. అలా మేకప్పు, దుస్తులతో తండ్రిని చూసి ఆయనకు అతీత శక్తులున్నాయనుకునేదట.
- అమితాబ్ చిత్రమైన 'తీన్‌పత్తి'లో చిన్న పాత్రతో తెర పరిచయమైంది శ్రద్ధ. కొన్ని రోజులు ఆగి ఉంటే హీరోయిన్‌గానే పరిచయమయ్యేది కానీ అమితాబ్ వీరాభిమాని కావడంతో ఆ చిత్రాన్ని ఒప్పుకుంది.
- 'తీన్‌పత్తి' ఫెయిలవడంతో ఆమెకు సంజయ్ లీలా భన్సాలీ చిత్రం 'మై ఫ్రెండ్ పింటో' చిత్రంలో అవకాశం చేతికందినట్టే అంది జారిపోయింది. ఆమె స్థానంలో కల్కి కొచిలిన్‌కు ఆఫర్ వెళ్లింది. ఈ దెబ్బతో మూడు రోజుల పాటు బాధపడిందని అంటారు.
- తొలి చిత్రాన్ని భావోద్వేగంతో నిర్ణయం తీసుకున్నా కెరీర్ విషయంలో చాలా కీలక నిర్ణయాలతో సర్వైవ్ అవుతోంది. అలాంటి ఓ నిర్ణయమే ఆషికీ-2లో అవకాశాన్నిచ్చింది.
- ఆషికీ-2 ఆఫర్ దక్కే సమయంలోనే ప్రఖ్యాతి గాంచిన యశ్‌రాజ్ ఫిల్మ్స్ 'ఔరంగజేబ్' చిత్రంలోను చాన్స్ వచ్చింది. కానీ మోహిత్ సూరి చిత్రానికే ఓటు వేసి సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది.
- చిత్రాల్లోకి రాక మునుపు బోస్టన్ విశ్వవిద్యాలయంలో నాటకాల్లో నటించేది. అలా ఓ నాటకంలో సల్మాన్ శ్రద్ధాను చూసి తన సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక చేశాడు.
- శ్రద్ధాకు మెరుపులు, పిడుగులు అంటే చాలా భయం.
- తేనీటిని ఎంతో ఆస్వాదిస్తూ తాగుతుంది. ఓ రకంగా టీతో లవ్‌లో ఉంటుందామె. అది ఆమెను కూల్‌గా.. సంతోషంగా ఉంచుతుంది.
- రా ఫుడ్స్‌ను ఎక్కువగా ఇష్టపడే శ్రద్ధాకు జపాన్ చేపల వంటకం సూషీ ఫేవరెట్.
- శ్రద్ధాలో ఓ డేర్ డెవిల్ కూడా ఉంది. ఆమె సర్టిఫైడ్ స్కూబా డైవర్ కూడా.
- తండ్రి చిత్రం 'అందాజ్ అప్నా అప్నా'ను ఎన్ని సార్లు చూసినా తనకు బోర్ కొట్టదంటుంది.
- జానీ డెప్ అంటే పెద్ద సెలబ్రెటీ క్రష్ ఉందని చాలా సందర్భాల్లో చెప్పింది.
- ఓషన్ డ్రైవ్ 'విత్ ద సన్‌షైన్' పాటంటే ప్రాణం. అలాగే పుస్తకాల విషయానికొచ్చేసరికి 'శాంతారామ్'ను తెగ చదివేసింది.
- రొమాంటిక్‌గా ఉండే శ్రద్ధాకు 'ప్యాసా' చిత్రం ఆల్ టైమ్ ఫేవరెట్. అందులో అలనాటి ఆరాధ్య నటి వహీదా రెహ్మాన్ చేసిన పాత్ర పోషించాలనేది తన జీవిత కల.
- బాలీవుడ్‌లో ఒక్కో స్టార్‌కు ఒక్కో వింత నమ్మకం ఉన్నట్టు శ్రద్ధాకు తన రిలీజ్ సినిమాను ముంబైలోని థియేటర్లలో చూస్తే భారీ హిట్ కొడుతుందనే మూఢ నమ్మకం ఉంది. ఆషికీ-2, హైదర్, ఏక్ విలన్లను అలానే చూసిందట.
- శ్రద్ధాకు మరో ప్లస్ కూడా ఉంది. ఆమె రష్యన్, బ్రిటిష్ యాసల్ని వస పోసేసుకుంది. ఆమె ఆ మాండలికాల్లో మాట్లాడుతుంటే నేటివ్స్ కూడా ముచ్చటపడాల్సిందే.
- హాఫ్ గర్ల్ ఫ్రెండ్, మిలన్ టాకీస్, గోరీ తేరే ప్యార్ మే చిత్రాల్లోను మెరిసిన శ్రద్ధా రాబోయే చిత్రాలు రాక్ ఆన్, బాగీలతో కెరీర్‌లో మరింత ముందడుగు వేయాలని కోరుకుందాం.

గేలార్డ్ నెల్సన్ అమెరికా సెనేట్ సభ్యునిగా ఉన్న కాలంలో ఎర్త్‌డే ఊపిరి పోశాడు.

ధరిత్రీ దినోత్సవాన్నే ఐక్యరాజ్య సమితి 2009లో మదర్ ఎర్త్ డేగా ప్రకటించి ఓ ప్రపంచ ఉద్యమంగా మలచడంలో కీలక ఘట్టానికి తెరతీసింది.

దాదాపు 192 దేశాలు పర్యావరణ హిత కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎర్త్‌డేను జరుపుకుంటాయి.

ఎర్త్ డే పతాకాన్ని ప్రముఖ కార్టూనిస్టు రాన్ కబ్ రూపొందించాడు. దీన్నే ఎకాలజీ ఫ్లాగ్‌గా పిలుస్తారు. దీన్ని మొదట 1996 నవంబర్ 7న లాస్ ఏంజిల్స్ ఫ్రీ ప్రెస్‌లో ముద్రించారు.



మనం ఇప్పుడు అధికంగా ఆధారపడిన కంప్యూటర్లలోని రసాయన పదార్థాలు పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయి. అందులో ఉండే 5 పౌండ్ల సీసం కారణంగా ఈ ప్రమాదం ఏర్పడుతోందని పర్యావరణ వేత్తలు తేల్చారు.

భూ కక్ష్యలో ప్రస్తుతం కృత్రిమ ఉపగ్రహాలు, రాకెట్ అవశేషాలు తదితర మానవ నిర్మిత వస్తువులు, చెత్త సంఖ్య దాదాపు 22,000. దీన్ని అంతరిక్ష కాలుష్యంగా చెప్పుకోవచ్చు.

ఎకాలజీ చిహ్నంలోని తీటాని పోలిన E, 0 అక్షరాలు ఎన్విరాన్‌మెంట్(వాతావరణ), ఆర్గానిజం(జీవులు) ను సూచిస్తాయి.

కాలిఫోర్నియా తీరంలో బడా ఇంధన సంస్థల నిర్వాకం వల్ల వందల టన్నుల్లో పెట్రోలియం సముద్రంలో కలిసింది. దీని వల్ల లక్షల సంఖ్యలో జలచరాలు చనిపోయాయి. అక్కడి జీవ వ్యవస్థ కొన్ని దశాబ్దాల పాటు కోలుకోనంతగా దెబ్బతింది. దీనికి నిరసనగానే 1970 ఏప్రియల్ 22న మొదటి ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

(ఏప్రిల్ 22న ధరిత్రీ దినోత్సవం సందర్భంగా...)



భూమ్మీద నివసించే జనాభా కంటే ఎక్కువ సూక్ష్మ జీవరాశులు ఒక టేబుల్ స్పూన్ మట్టిలో ఉంటాయి.



అమ్మా.. నాన్న.. ఓ ట్రెక్కింగ్ చిన్నోడు..!

అమ్మా.. నాన్నలిద్దరూ బ్యాక్‌ప్యాకర్ ప్రపంచ యాత్రికులు.. పర్వతాల్లో సాహస మార్గాలు పట్టే ట్రెకర్లు. తల్లి బొజ్జలో ఉన్నపుడే ఈ బుజ్జిగాడు ఆ సాహసాల సారాన్ని పట్టేశాడు. పుట్టిన 5 రోజులకే తల్లిదండ్రుల్ని హత్తుకుని అడవెంట తిరిగేశాడు. ఇప్పుడు ఏకంగా 500 కి.మీ. ట్రెక్కింగ్ వరకు వెళ్లింది విషయం. ఈ అమ్మా.. నాన్న.. ఓ ట్రెకింగ్ చిన్నోడి కబుర్లెన్నో.



తల్లి గర్భం నుండి భూమ్మీదకు తొలిసారిగా అడుగు పెట్టే శిశువులు పుట్టీ పుట్టగానే తమకి అస్సలు అలవాటు లేని మరో కొత్త ప్రపంచాన్ని చూడగానే క్యార్ మని ఏడ్చేస్తారు. పొత్తిళ్లలోకి తీసుకుని గుండెలకి హత్తుకుంటూ జాగ్రత్తగా, అతి సున్నితంగా చూసుకుంటారు తల్లిదండ్రులు. పిల్లలు పెద్దవుతున్న కొద్దీ వారి జ్ఞాపక శక్తిని పెంచేందుకు రకరకాల పజిల్స్‌ని వారికి పరిచయం చేస్తూ పిల్లల పెంపకంలో పెద్దలు పడే తపన అన్నీ సహజంగా కనిపించే దృశ్యాలే. బోధీ బెనెట్ అనే చిన్నారి మాత్రం ఈ సహజత్వాలన్నిటికీ ధూరంగా సాహసోపేతంగా కనిపిస్తాడు. పుట్టుకతోనే కొండంత బలం లేకపోయినా పుట్టిన అయిదు రోజులకే తల్లిదండ్రులతో కలిసి యాత్రలు చేయడం ప్రారంభించేశాడు. ఏదో ఆషామాషి ప్రయాణాలతో కూడుకున్న యాత్రలు కావవి కొండలు, పర్వతాలెక్కే ట్రెకింగ్ అది. ప్రపంచాన్ని చుట్టిరావాలనే తపనతో అడవులు, బీచ్‌లు అన్నీ కాలి నడకతోనే చుట్టొచ్చే బ్యాక్‌ప్యాకర్స్ బోధి తల్లిదండ్రులు. బ్యాక్ ప్యాకర్స్ యాత్రలకు పెద్ద ప్లానింగ్ ఏమీ ఉండదు. దారిన కనబడే అనువైన ప్రదేశాల్లోనే నిద్రించేందుకు టెంట్‌లను ఏర్పాటు చేసుకుంటారు. చూడాలనుకునే ప్రదేశాలకు చేరుకోవాలంటే అక్కడికక్కడే ప్రయాణానికి అనువైన దారుల్ని కనుక్కుని యాత్ర ప్రారంభిచ్చేస్తుంటారు. వీలుంటే చిన్న చిన్న హోటళ్లలోనో లేకుంటే ఇతర ప్రదేశాల్లోనైనా బస చేస్తారు. భుజాన తగిలించుకున్న ఓ బ్యాగ్‌లోనే సరంజామా అంతా సర్దేసి అడవులవెంట, మంచుకొండల్లోనూ సాహసోపేతమైన తమ ప్రయాణాలన్నీ కొనసాగిచ్చేస్తుంటారు. అలాంటి యాత్రల్లో బోధి తల్లి షానన్ ఎక్స్‌పర్ట్. భోధి ఇంకా తొలి ఊపిరి అందుకోక ముందే తల్లి షానన్ తండ్రి బ్లేక్ ఇలాంటి యాత్ర నిరంతరం కొనసాగించాలని ఓ నిర్ణయానికొచ్చారు. అలా మొదలైన వారి ప్రయాణంలోనే షానన్ గర్భవతి అని తెలిసింది. ఈ విషయాలు తెలిసిన మిత్రులు, బంధువులు మాత్రం పుట్టబోయే బిడ్డ కోసం మునుపటిలా సాహసయాత్రలు చేయడం మానుకోమన్నారు. మీరిప్పుడు యువకులు కారు మీ ఆలోచనల్లోను మార్పులు చేసుకోక తప్పదంటూ సూచనలూ వచ్చాయి. అయితే తల్లిదండ్రులు కాబోతున్న ఆ

సమయంలోనూ తమ సాహసయాత్రల్లో ఎలాంటి మార్పులూ ఉండకూడదనుకున్నారిద్దరూ. విచిత్రంగా బోధి పుట్టుకతోనే తల్లిదండ్రులని అనుకరిస్తూ ఉండేవాడు. వారితోపాటు ట్రెకింగ్‌ను కూడా మొదలెట్టి తల్లిదండ్రులని ఆశ్చర్యానికి గురిచేశాడు. ఏ ప్రదేశానికి చేరుకుంటే అక్కడి వాతావరణానికి తగిన గెటప్‌తో అందరికంటే ముందే సిద్ధమైపోయేవాడు బోధి. ట్రెకింగ్‌లోని మెళకువలూ తక్కువ సమయంలోనే నేర్చేసుకున్నాడు. ప్రతి సాహసాన్నీ అవలీలగా చేసే బోధీని చూసి షానన్, బ్లేక్‌ల ఆనందానికీ అవధులు లేకుండాపోయాయి. బోధీ అనుకరణ పద్ధతిని, అతని సమయస్ఫూర్తినీ ఈ ప్రపంచానికి పరిచయం చేసేందుకు తమ కెమేరాల్లో బంధించారు. ఇన్స్టాగ్రామ్‌లో ఉంచిన ఆ చిత్రాలను చూసిన వారందరూ నోరెళ్లపెట్టారు. ప్రతి యాత్రలోనూ బోధీ కనబరుస్తున్న ఆసక్తి వారికి మరిన్ని సాహసోపేతమైన యాత్రలు చేసేందుకు ప్రేరణనిచ్చింది. తల్లిదండ్రులతో కలసి చేసే సాహసయాత్రల్లో భాగంగా ఇప్పటికే అమెరికాలోని దాదాపు 40 రాష్ట్రాలతో పాటు అక్కడ పేరొందిన అన్ని నేషనల్ పార్క్‌లు.. యొసోమైట్ నేషనల్ పార్క్, తౌజండ్ ఐల్యాండ్ లేక్‌లను చుట్టొచ్చేశాడు. బోధి సాహస యాత్రల్లో కొన్ని సార్లు తమ పెంపుడు కుక్క మ్యార్లీ కూడా భాగమౌతూ అందరికీ ఆనందాన్ని పంచేది. తాము చేసే ప్రతి యాత్రలోనూ ఎంతో కొంత ప్రమాదం లేకపోలేదు. ఈ విషయం షానన్, బ్లేక్‌లకూ బాగా తెలిసినా ఎప్పటికప్పుడు పక్కాగా జాగ్రత్తలు తీసుకుంటూ కొత్త ప్రదేశాలను కనుగొనేందుకు బయల్దేరేవారు. ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులెదురైనా బోధీ ధైర్యంగా నిలబడగలిగేలా తన సహజ లక్షణాలు కోల్పోకుండా ఉండేందుకు అవసరమైన మెళకువలు నేర్పుతూ తనలో ధైర్యాన్ని నింపేవారు. మైళ్లదూరం నడకతో సాగే తమ యాత్రల్లో అలసిన బోధికి విశ్రాంతినిచ్చేందుకు తల్లిదండ్రుల్లో ఒకరు తమ వెనక భాగంలో కూర్చోపెట్టుకునేవారు. ఒక్కో ప్రయాణంలో బోధీ చూపే తెగువ, సామర్థ్యాలు అతని తల్లిదండ్రుల ఊహ క్కూడా అందని లక్షణాలుగా మారడంతో ఆ క్షణాలు వారికి ఆనందంగా ఎంతో గర్వంగా అనిపించేవి.

మరో బుడుగు అడుగులు

పసి పిల్లలతో పర్వతాలు ఎక్కడమంటే అంత తేలిక కాదని షానన్‌కి తెలుసు. ఐనా షానన్‌కి ఇది తొలి అనుభవంగా మార్చిందీ బోధీనే. చక్కగా కొనసాగుతున్న వీరి ప్రయాణంలో షానన్ మరోసారి తల్లి కాబోతోంది. తన కుటుంబ మనుగడలో మార్పులు చోటుచేసుకుంటున్నా వారి మనో ధైర్యం ముందు జీవితంలో ఎదురైన ఆటుపోట్లు చిన్నవిగా కనిపించాయి. బెనెట్స్ కుటుంబంలోకి రాబోతున్న మరో చిన్నారితో ఈ సారి షానన్, బ్లేక్‌ల ప్రయాణం తమ దేశ అన్వేషణ దిశగా సాగింది. బోధి ఇప్పుడు మరింతగా ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. కొండలెక్కే సాహసాలతో తన చిట్టి చెల్లి స్కైకి స్వాగతం పలికాడు. తమకు తెలీని కొత్త పరిస్థితులను ఎదుర్కోవడం వారి హాబీ కాకపోయినా అదేవారి లైఫ్‌స్టైల్‌గా మారింది. బోధితోపాటు తన చెల్లెలు స్కై కూడా ఇప్పుడు ఆ జీవన విధానానికే అలవాటు పడుతోంది. అమ్మ ఒడిలో జోలపాటలు, బడిలో నేర్చుకునే పాఠాలు, సమాజం నుంచి నేర్చుకునే గుణపాఠాలు అన్నీ సహజమైన ప్రకృతి ఒడిలోనే నేర్చుకుంటున్నారిద్దరూ. అందమైన ఈ ప్రపంచంలో తామేమిటో తెలుసుకునే వీలు వీళ్లకి మాత్రమే దక్కిందనే నిజం అప్పటికి ఆ దృశ్యాలను వీక్షిస్తున్న వారి అమ్మానాన్నలకు మాత్రమే తెలుసు. బోధి ఓ రోజు పెంపుడు కుక్క (మార్లే)తో కలిసి మొమత్ సరస్సు వద్ద నీళ్లతో ఆడుకుంటూ కనిపించాడు షానన్‌కి. చిట్టి తండ్రి ఆటపాటల దృశ్యాలు షానన్‌ని ఆకట్టుకున్నాయి. నీళ్లలో పడిపోతాడనే భయంతో దగ్గరికెళ్ళిన షానన్ జాగ్రత్తగా ఒడ్డునే నిలబడి ఆడుకుంటున్న బోధీ బుద్ధి కుశలతకి అబ్బురపడింది. ఐప్యాడ్లు, ఐఫోన్ల వంటి అధునాతన టెక్నాలజీకీ అందుబాటులో ఉన్నా వాటికి దూరంగా ఉంటూ ప్రకృతితో మమేకమై పాఠాలు నేర్చుకోవటం షానన్‌కి అంతులేని ఆనందాన్నిచ్చింది. చల్లటి గాలిలో తేలిపోతూ, మురికి పట్టిన బట్టలతో తడిలో నానిన శరీరంతో ప్రకృతి బిడ్డగా బోధీని చూస్తున్న తల్లిదండ్రులకు వాడు పుట్టిన ఐదు రోజులకే బోధీతో వారు చేసిన తొలి ప్రయాణపు జ్ఞాపకాలు ఒక్కొక్కటిగా వారికి గుర్తొస్తుంటాయి. ఇప్పుడు షానన్ తన చిట్టిపాపాయినీ తమ యాత్రలకు ధైర్యంగా వెంటేసుకెళుతోంది. తల్లిదండ్రులతో కలసి బోధీ ఇప్పటికే 483 కిలోమీటర్ల దూరం ప్రయాణించేశాడు. అయినా వీళ్లకి ప్రయాణాలపై పిపాస తగ్గలేదు. కాలిఫోర్నియాలోని కొండల్లో కొత్తమార్గాలను వెతుకుతూ కొత్త సాహసాలకు మార్గం తెరుస్తున్నారు. బోధీ కూడా వారు చేరుకునే ప్రదేశాన్ని బట్టీ తన వస్త్రధారణనూ మార్చుకుంటూ తెలివైన వాడిగా మార్కులు కొట్టేస్తున్నాడు. చిన్న హ్యాట్, చేతిలో స్టిక్, బుజ్జి షూస్‌తో కాలిఫోర్నియాలోని కొండల్లో కొత్త మార్గాల అన్వేషణలో షానన్ , బ్లేక్‌లతో కనిపించే బోధీని చూసిన వారెవరైనా అతన్ని వండర్ కిడ్ అనకుండా ఉండలేరు. కొత్త ప్రదేశాల అన్వేషణల్లో బోధీలానే చిన్నారి స్కై కూడా అన్న వెంట ఉత్సాహంగా నడకలు కలిపే రోజులు రానున్నాయని తల్లిదండ్రులు మురిసిపోతున్నారు.





బోధి

-శర్వాణి

ఊరి కోసం స్వారీ

ఒకప్పుడు వర్గ తగాదాలతో అట్టుడికిన ప్రాంతంలో ఇప్పుడు అక్కడి యువతకు హార్స్ రైడింగ్ దోవ మారుస్తోంది. కాంక్రీట్ కౌబాయిస్ పేరుతో ఓ యువకుల బృందం గుర్రపు స్వారీతో అక్కడి సమాజంలో కొంతైనా మార్పు తెచ్చే చిన్న ప్రయత్నం చేస్తున్నారు. ఈశాన్య ఫిలడెల్ఫియా వీధుల్లో వీళ్లు తిరుగుతుంటే అక్కడ కుర్రకారుతోపాటు పిల్లలు కూడా గుర్రాల వెంట పరుగులు తీస్తారు. ఓ సవారీ చాన్స్ కోసం ఎదురు చూస్తుంటారు. అలా ఆసక్తి చూపిన వాళ్లతో చక్కర్లు కొట్టించడమే కాదు వీలుంటే గుర్రపు స్వారీ కూడా నేర్పిస్తారు. పిల్లలు జంతువులను ప్రేమగా, బాధ్యతగా చూసుకోవడానికి అవకాశముంటుందని వారి ప్రవర్తనలో కూడా మంచి మార్పు వస్తోందని అంటున్నారు. కొంతకాలం క్రితం వరకు అక్కడ నిత్యం జరిగే ముఠా గొడవల్లో ఎంతో మంది కన్నవారితోపాటు తోబుట్టువులనూ కోల్పోయారు. హింసాయుత నేపథ్యాల ప్రభావం నుంచి బయటపడటానికి కాంక్రీట్ కౌబాయిస్ గుర్రపు స్వారీని ఓ మార్గంగా తీసుకున్నారు.

వింత లోకం

కలప అద్దాలు!

కాంతిని అడ్డుకోని పారదర్శకతే తలుపులు, కిటికీల అమరికల్లో గాజు వాడకం పెరగడానికి కారణం. ఖరీదు ఎక్కువైనా ప్రత్యామ్నాయం లేకపోవడంతో గాజునే తప్పనిసరిగా వాడాల్సి వస్తోంది. ఈ భారాన్ని తగ్గించేందుకు స్టాక్‌హోమ్‌కు చెందిన టిహెచ్ రాయల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు పారదర్శకంగా ఉండే కలపను ఆవిష్కరించారు. మొక్కల కణజాలంలో ఏర్పడే లిగ్నిట్ అనే పదార్థం వల్లే 80 నుండి 90 శాతం కాంతిని కలప నిరోధిస్తుంది. బాల్సా రకపు కలపలో కొన్ని రసాయనాలను చొప్పించి లిగ్నిట్‌ని తొలగించడంతో పారదర్శకంగా ఉండే కలపలా మారింది. శాస్త్రవేత్తలు దీనికి మరింత పారదర్శక లక్షణం వచ్చేలా ప్రయత్నిస్తున్నారు. ఇదే గనుక జరిగితే ఇక కలప గాజు భవనాలతో నిర్మాణ రంగంలో కొత్త ట్రెండ్ వస్తుందేమో.

మర భామ

ఇక్కడ కనిపిస్తున్నది. హాంకాంగ్ గ్రాఫిక్ డిజైనర్ అయిన రిక్కీ మాను పోలిన అతడి అభిమాన నటి స్కార్లెట్ జాన్సన్ రూపురేఖలున్న ఓ రోబో రూపొందించాడు చిన్నతనం నుండే రోబోలపై యానిమేషన్ చిత్రాలు, కార్టూన్లను చూస్తూ పెరిగిన రిక్కీకి రోబోటిక్స్ మీద ఆసక్తి పెరిగింది. పెద్దయ్యాక తనే సొంతగా ఓ రోబోను తయారుచేయాలనుకున్నాడు. ఎలక్ట్రోమ్యాగ్నటిక్స్, ప్రోగ్రామింగ్, ఎనాటమీ, ఆర్ట్‌పై పట్టు సాధించేందుకు గంటలు గంటలు ఒంటరిగా గడిపేవాడు. ట్రయల్ అండ్ ఎర్రర్ పద్ధతిలో చేసే ప్రతి ప్రయోగంలో అడుగడుగునా అడ్డంకులు ఎదురయ్యాయి. అనవసరంగా డబ్బు, సమయాన్ని వృథా చేస్తున్నాడని మిత్రులు తిట్టి పోసినా మధ్యలో వదిలేయలేదు. రోబో నమూనా పూర్తి చేసేశాడు. చర్మం, శరీర భాగాలు వాటి కదలికలు, ముఖ కవళికల్లో మార్పులు వచ్చేలా ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాడు. మనుషుల తల, శరీర భాగాల కదలికలను చూసి వాటిని చక్కగా అనుకరిస్తుంది. మైక్రోఫోన్‌లో అడిగే కొన్ని ప్రశ్నలకూ టక్కున సమాధానం ఇచ్చేస్తుంది. బావున్నావంటూ ఎవరైనా పొగిడితే నవ్వుతూ థ్యాంక్యూ కూడా చెప్పడం కూడా నేర్పించాడు రిక్కీ.



కుక్కల లోకం

మధ్య అమెరికాలోని కోస్టారికాలో ఓ ప్రదేశం కుక్కల లోకంలా కనిపిస్తుంది. 22 డిగ్రీల సాధారణ వాతావరణం ఉండటం వల్ల ఎన్నో జాతుల శునకాలన్నీ హాయిగా ఇక్కడ పెరుగుతాయి. ఇక్కడి శునక సంరక్షణా కేంద్రంలో 900కు పైగా జాతులున్నాయి. జెర్మన్ డాబర్ మ్యాన్, బార్డర్ కోకర్‌లే కాక ఇప్పటి వరకు మనం ఎరుగని ఎన్నో అసాధారణ శునక జాతుల్ని ఇక్కడ చూడొచ్చు. ఇవన్నీ స్థానిక డాగ్ ఛోయిర్ సంస్థ సంరక్షణ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్నవే. పెంపుడు కుక్కల యజమానులకు కొత్త జాతుల పెంపకంపై అవగాహన కల్పించేందుకు బిల్‌బోర్డ్‌లు, హోర్డింగ్‌లు ఇతర అడ్వర్టైజ్‌మెంట్‌ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. చుట్టు పక్కల ప్రాంతాలే కాకుండా దూరాభారాల నుంచి కూడా ఈ కేంద్రానికి చేరుకునే సందర్శకులు వెళుతూ వెళుతూ ఓ కుక్క పిల్లను వెంటేసుకు పోతారు.

నేలను నమ్ముకో.. అమ్ముకోకు

ఈ పుస్తకం ఒక అక్షర ప్రవాహం. రకరకాల వ్యక్తులు తారసపడడంతో పాటు అనేక అనుభవాలు పలుకరిస్తాయి. అనంతపురం పల్లె జీవనం కొన్ని కథల్లో కనిపిస్తుంది. అక్కడక్కడ రాయలసీమ మాండలీకాలతో, సన్నివేశాల కల్పనలో సహజ వాతావరణాన్ని చూపించారు. పాఠకుడు సంఘటనలోకి నడిచి వెళ్లేలా రచయిత యక్కలూరి శ్రీరాములు కథలను మలిచిన తీరు ప్రశంసనీయం. ఈ సంకలనంలోని జీవనయానాలను, పలు పార్శ్వాలను విలక్షణంగా వ్యక్తీకరించారు. ఎంచుకున్న ప్రతి అంశం సామాజిక స్పృహతో మమేకమైనదే. కథను మలచడం ఒక ఎత్తు, దానికి పేరుపెట్టడం మరో ఎత్తు. నేలను నమ్ముకో.. అమ్ముకోకు అనే సందేశాన్ని చాటిచెప్పేలా ఈ పుస్తకానికి "ధర"ణి అని పేరు పెట్టిన తీరే అందుకు నిదర్శనం. ఇందులోని ఏడు కథలకూ శీర్షికతో పాటు ట్యాగ్‌లైన్ ఇచ్చారు.

రచయిత : యక్కలూరి శ్రీరాములు
వెల : 150
పేజీలు : 147
ప్రతులకు : ప్రధాన పుస్తక కేంద్రాలు

వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టినట్లుగా ఉంటుందీ ధరణి. భూమే బంగారం అంతకు మించిన భాగ్యం లేదని గుర్తెరిగి ఎవరి భూమిని వారు రక్షించుకోవాలని సూచిస్తూ కథనాన్ని అల్లారు. ఉద్యోగరీత్యా అనంతపురం నుంచి అమెరికా వెళ్లి స్థిరపడిన రెండు కుటుంబాలు ఇక్కడున్న తమ పొలాలనే కాకుండా, తమ గ్రామస్తులనూ భూములు అమ్మకుండా చైతన్యపర్చడంపై ఆసక్తికరంగా కథను నడిపారు. నేలనమ్ముకోకు – నమ్ముకో అనే ట్యాగ్‌లైన్‌తో ఆకట్టుకునేలా రాశారు. హైటెక్ సిటీలో వరిమడి అనే కథను. హైటెక్ సిటీలో ఆకాశ హార్మ్యాల మధ్య చక్కటి, చిక్కటి వరిమడి ఉన్న స్థలాన్ని అమ్మితే కోట్ల రూపాయలు వస్తాయని తెలిసినా నేలను నమ్ముకున్న ఓ రైతు దాన్ని విక్రయించకుండా సంతృప్తిగా జీవిస్తుండడంపై చేసిన విశ్లేషణ వర్ణనాతీతం.

ఓ అంతర్జాతీయ బ్యాంకు బోర్డుకు అడ్డుగా ఉందని ఎనభై ఏళ్లుగా ఉన్న ఓ చెట్టును కూల్చివేయడంతో దానిపై నివాసముండే పక్షులు దిక్కులేనివై పోతాయి. అలాగే పోలవరం ప్రాజెక్టు వల్ల ఇళ్లు కోల్పోయి ఎలా బతకాలో తెలియక వీధుల్లో తిరిగేవారి దయనీయ పరిస్థితీ అలానే ఉండడాన్ని సరిపోల్చుతూ చైతన్యపురిలో ఓ చెట్టు కథను హృదయాన్ని తాకేలా ఇచ్చారు.

ఓ బ్రాందీషాపు యజమాని రిక్షా దిగి రిక్షావానికి డబ్బులు ఇస్తాడు. సదరు రిక్షావాడు సాయంత్రం బ్రాందీ షాపులో చీప్‌లిక్కరు తాగడానికి వచ్చి డబ్బులు ఇస్తాడు. అందులో ఉదయం బ్రాందీషాపు యజమాని ఇచ్చిన నోటు కూడా ఉండడాన్ని మందోప'దేశం' అనే కథగా మలిచిన తీరు బాగుంది. పేద బ్రాహ్మణుల దయనీయ స్థితిగతులను దళిత బ్రాహ్మణుడు అనే కథలో ఆశ్చర్యపరిచే కొన్ని ఉదాహరణలతో ఇవ్వడం వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతుంది. ఓ పెద్దస్థాయి కంపెనీ తనకు పోటీగా ఎదుగుతున్న కంపెనీని మూతపడేలా వ్యూహరచన చేసి ఎంత దారుణంగా మోసగించిందనే దానిపై ఇచ్చిన బ్రాన్'డెడ్' గేమ్ అనే కార్పొరేట్ కథనం ఆకట్టుకునేలా ఉంది. తండా ప్రజల కట్టుబాట్లు, కష్టనష్టాలను 'తాండ'వం కథలో కళ్లకు కట్టినట్లుగా రచయిత వర్ణించారు. మంచి ముగింపుతో ఇచ్చిన 'తాండ'వం కథ చిన్నపాటి నవలను తలపిస్తుంది.

- టి.డి

కదిలించే పుస్తకం

రాయలసీమ అంటేనే పిలిచినా, పిలవకపోయినా వెంటాడి వేధించే కరువు గుర్తుకొస్తుంది. నీటి చుక్క లేక బీళ్లయిన పొలాలు... వట్టిపోయిన ఆలమందలు... మరో మార్గం లేక వలస వెళ్లే జనం ... వారి కోసం సొంత ఊళ్లో ఎదురు చూసే ముసలి తల్లి దండ్రులు ఏళ్లు గడిచినా మారని సీమ ముఖచిత్రాలుగా ఇప్పటికీ కనిపిస్తూనే ఉన్నాయి. కడప జిల్లాలోని ఈ యథార్థ జీవితాలే సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి నవల 'ఒక్క వాన చాలు..'కు నేపథ్యం! పుస్తకమంతా వాన కోసం పలవరింతలు...కలవరింతలే! వానచుట్టూ పల్లె జీవి కట్టుకున్న జీవితపు ఆకాంక్షలే! 'ఒక్క వాన చాలు! నేలంతా పదునయ్యే వాన... వాగులు, వంకలు, చెరువులు, దొరువుల్ని ఏకం చేసే వాన..' నేలనే నమ్ముకున్న రైతుల, రైతు కూలీల ఆకాంక్ష ఇది! అటువంటి వాన ఒక్కటి పడితే కుళ్లి కంపు కొడుతున్న పట్టణాన్ని, జీవం ఏమాత్రం లేకపోయినా



నవలపేరు : ఒక్క వాన చాలు
రచయిత : సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి
వెల : 100/-,పేజీలు : 164-
ప్రచురుణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

తప్పనిసరిగా చేసే పనుల నుండి బయటపడి పల్లె మట్టి మీదకు చేరుకోవాలన్నది వారి కోరిక! కోరికలన్నీ నెరవేరితే జీవితం ఎందుకవుతుంది? ఇన్ని కష్టాలు, పోరాటాలు ఎందుకుంటాయి? ఆకాశంలోని మేఘాలకేసి ఎంత సేపు చూసినా ఒక్క చినుకు కురవదే! వలస కూలీలు వాన కోసం ఎదురుచూస్తుంటే వారికి పనిచ్చిన భవన నిర్మాణ కాంట్రాక్టర్ మాత్రం వాన పడకూడదని కోరుకుంటాడు... నవల ప్రారంభంలోనే ఎదురయ్యే భిన్న ఆలోచనల ఘర్షణ ఇది! నాగరికత ముసుగులో స్వార్థమే పరమావధిగా మారిన పట్టణాలు, అక్కడి మనుషులు, వారి ఆలోచనలు, వాటిని నెరవేర్చుకోవడం కోసం వారు చేసే కుట్రలు ఒక వైపు... ఉన్నది కొంచెమేయైనా నలుగురితో పంచుకునే గ్రామీణ సంస్కృతి, కారుణ్యమూ, ఆవేశమూ, ఆగ్రహం కలగలిసిన పల్లెటూరి యువకుడు శివుడు.. అతనితో కలిసి బతకడానికి వచ్చిన మరికొందరు స్నేహితుల కథ ఇది! పట్టణంలో వారు ఎదుర్కున్న అనుభవాలు, వాన కోసం, వ్యవసాయం చేయడం కోసం, వాన జల్లులో తడిసి, సాగుకు సిద్ధమయ్యే మట్టి వాసన కోసం వారు పడిన తపన పాఠకులను కదలిస్తుంది. కొన్ని సార్లు కన్నీళ్లు పెట్టిస్తుంది. అంతేనా 'ఎంత దూరం నుంచైనా నగరాలకు నదీజలాలు మళ్లిస్తున్నారు గదా! అలాగే పొలాల దాహమెందుకు తీర్చకూడదు? కరువు నేలలకు సాగునీరు అందిచం డం పట్ల ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి గదా?' వంటి వాక్యాలు ఆలోచనలనూ రేకతిస్తాయి. పుస్తకమంతా పల్లె ప్రాంతాలకు, అందులోనూ సీమ ప్రాంతానికే ప్రత్యేకమైన సామెతలు అలవోకగా దొర్లిపోతూ పలకరిస్తాయి. ఇంతకూ శివుడి బృందం కోరుకున్నట్లు వాన పడిందా?అనేది చదివే తెలుసుకోవాలి.

- వి. రాజగోపాల్

విశేషం



కవలల ఊరు

కవలల్ని చూడగానే ఎక్కడలేని తికమక మొదలౌతుంది. పోలికల్లో కొద్దో గొప్పో తేడాలుంటే పోల్చేచ్చేమో కానీ అచ్చు ఒకేలా ఉంటే ఇక అలాంటి వారిని గుర్తించడంలో అడుగడుగునా తడబాటు పడాల్సిందే. ఈ పరిస్థితులనే ఎదుర్కోవాల్సి వస్తోంది ఉక్రెయిన్‌లోని వెలికాయ కొపన్యా గ్రామ ప్రజలకి.

కవలల ఊరిగా గుర్తింపు పొందిన అక్కడి యువతుల్ని పెళ్లి చేసుకుంటే కవల పిల్లలు పుడతారనే నమ్మకం చుట్టుపక్కలవారికి. ఉక్రెయిన్‌లోని వెలికాయ కొపన్యా గ్రామం ఇప్పుడు 'ల్యాండ్ ఆఫ్ ట్విన్స్'గా అందరికీ బాగా తెలుసు. ఎందుకంటే అక్కడ నివసిస్తున్న నాలుగు వేల మంది జనాభాలో రికార్డు స్థాయిలో 61 జతల కవలలున్నారు. ప్రపంచవ్యాప్తంగా మిగతా ఏ ప్రాంతంలో లేనట్టుగా వారి గ్రామంలో జన్మించిన కవలలే ఎక్కువనేది గ్రామస్తుల అంచనా. తొలిసారిగా 2004లో ఆ గ్రామంలో కవలలు పుట్టారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం రెండు లేదా మూడు జతలకి తగ్గకుండా అక్కడ కవలలు పుడుతూనే ఉన్నారు. ఈ లెక్కలన్నీ కలుపుకుని ఇప్పటికి ఆ గ్రామంలో 61 జతల కవలున్నట్టు గణాంకాలు ఉక్రెయిన్ రికార్డుల్లో చేరిపోయాయి. గ్రామస్తులు మాత్రం తమ గ్రామం త్వరలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌ని చేరుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. మారియా ఛోర్బా పట్టణంలోని వయసు పైబడిన కవలల్లో ఒకరు. తన కుటుంబంలోనే ముగ్గురు కవలున్నారు. వాళ్లు తన మనవరాళ్లే. మారియా యుక్త వయసులో ఉన్నపుడు తన మిత్రుల్లో కొందరు కవలలుండేవారు. అంటే కవలలు తమ కుటుంబంలోనే కాదు పట్టణంలోని మరిన్ని కుటుంబాల్లోనూ అప్పటికే ట్విన్స్ ఉన్నారని మారియా వివరించారు. ఆమె మాటల ద్వారా పట్టణంలో కవలల పరంపర కొన్నేళ్లుగా కొనసాగుతోందనే విషయం స్పష్టమవుతుంది. మారియా కవల సోదరి అన్నా కొన్నేళ్ల తర్వాత ఆమె నుండి దూరంగా వెళ్లిపోవడంతో వారు కలిసుండటం కష్టమైంది. ఐనా ఏడాదికోసారి మాత్రం తప్పకుండా కలుసుకునేవారు. అన్నాకి ఏదైనా జబ్బు చేస్తే మాత్రం అది మారియాకి తెలిసిపోతుండేది. 2007లో అన్నా మరణించడంతో మారియా ఒంటరయ్యారు. ఇవన్నీ పాత తరం ట్విన్స్ తాలూకు జ్ఞాపకాలు. ఇప్పుడు ఆ గ్రామంలో వృద్ధులైన ట్విన్స్‌లో చాలా మంది వేరువేరు ప్రదేశాలకి వెళ్లిపోయారు. ఇప్పుడక్కడ టీనేజర్స్, బడికెళ్లే వయసున్న కవలలే ఎక్కువగా కనిపిస్తుంటారు. బిబిసి 2010లో అక్కడి కవలలపై నిర్వహించిన సర్వేలోని నివేదిక ప్రకారం వస్త్రధారణలోనూ ఒకేలా ఉన్న మిషా, వన్యా అనే పదేళ్ల వయసున్న కవలల్ని పోల్చటంలో వాళ్ల నాన్న కూడా తడబడ్డాడు. వన్యా స్కూల్ హోమ్‌వర్క్ చేయకపోతే తను మిషా అని చెప్పి తప్పించుకుని టీచర్ల నుంచి మంచి మార్కులు కొట్టేసిన సందర్భాలూ ఉన్నాయి. అప్పటికి ఆ గ్రామంలో 58 జతలుగా ఉన్న కవలల సంఖ్య ప్రస్తుతం 61కి చేరుకుంది.

ట్విన్స్ ఎఫెక్ట్ అక్కడి మనుషులకే కాదు ఆ గ్రామంలో జన్మించిన ఆవుల్లో కవలలు కూడా రికార్డు స్థాయిలోనే ఉన్నాయి.కవలలు పుట్టడానికి కారణం అక్కడ లభించే నీటివల్లే అనేది ఆ గ్రామస్థుల నమ్మకం. వారి నమ్మకాలకు నవ్వితే ఓ పిట్ట కథ కూడా వారు చెబుతారు. పిల్లలు లేని ఓ స్త్రీ తమ గ్రామంలోని నీరు తాగితే పిల్లలు పుడతారని తెలుసుకుని వంద మైళ్ల దూరం నుండి వచ్చి తమ గ్రామంలో నీరు తాగిందనీ కొన్ని నెలల తర్వాత తను కవలలకి జన్మనిచ్చిందని చెబుతారు. ఈ రకమైన మూఢ విశ్వాసాలు అక్కడ ఎక్కువగా వినిపిస్తాయి. ఐతే అక్కడి నీటిపై పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు మాత్రం నీటిలో అలాంటి లక్షణాలేమీ లేవని అవి చాలా స్వచ్ఛంగా ఉన్నాయని తేల్చారు. ఆ ప్రాంతపు నీటిని తాగితే కవలలు పుడతారనే ప్రచారం ఆనోటా ఆనోటా ఎక్కుమందికి చేరడంతో గ్రామంలోని ఎత్తైన కొండ మీదకి కార్లలో వస్తూ క్యాన్లలో నీటిని తీసుకుని వెళుతుంటారు కొందరు. వారిని గమనించిన కొందరు పక్క గ్రామాల్లో ఈ విషయాన్ని ప్రచారం చేయడంతో అక్కడ కూడా ఇదే రకమైన ప్రచారం జరిగి వారు కూడా నీళ్లు తీసుకెళ్లడం మొదలు పెట్టారు. వెలికాయ కొపన్యా లానే కవలల్ని ఎక్కువగా కలిగిన ప్రదేశాలు ప్రపంచంలో మరి కొన్ని ఉన్నాయి. కవలల ఊళ్లుగా ఉనికిని చాటుకున్న ప్రదేశాల్లో దక్షిణ బ్రెజిల్‌లోని కెనడిడొ గొడోయ్, నైజీరియాలోని ఇగ్‌బొ-ఒబ్రా, భారత్‌లోని కొడిన్హి గ్రామం ఉన్నాయి.

రైతన్నా....! కూలన్నా...!

నాగేటి చాళ్ళలో ఆరుగాలం శ్రమించి
పత్తిపంట పండిస్తాడు నా రైతన్న
ఊపిరి సలపని కష్టంలో
నూలు వడుకుతాడు మా కూలన్న
మగ్గంపై అలవికాని నేర్పుతో
నేత నేస్తాడు మన సాలన్న
ఈ దారాలు దేవుడి విగ్రహాల ముందు
పెట్టగానే
"మహిమలు" సంతరించుకుంటాయి
భక్తి మార్కెట్‌లో ఈ దేవుడి దారాలు,
తావీదులు
వందల విలువను చేస్తాయి
ఆ బట్టలే షాపింగ్ మాల్ షోకేసుల్లో
బ్రాండు పేర్లతో వేల రూపాయలకు
అమ్ముడవుతాయి.
ఇలా మధ్య దళారులు, వ్యాపారులు
కోట్లకు పడగలెత్తుతారు
అవసరమైతే ప్రభుత్వ అండదండలతో
అప్పులు ఎగవేసి విదేశాలకు
పరారవుతారు
కానీ
నా రైతన్నలు ఆత్మహత్యలతో
వల్లకాటికి పాడెపై పయనమవుతున్నారు
కడుపున కూసింత కూటికైనా
నోచుకోవట్లేదు
మా కూలన్నలు,సాలన్నలు
పండించిన పంటకి ధర నిర్ణయించలేని
దుస్థితి నా రైతుది
చేసిన కష్టానికి కనీస వేతనం పొందలేని
దౌర్భాగ్యం మన కార్మికులది
ఇదెక్కడి న్యాయం?
ఇవేనా మా ముందున్న
మంచిరోజులంటే? మిస్టర్ మోడీ!

నూతక్కి శ్రీనివాసరావు
9704385593

కవిత్వం

ఓ నా దేశమా!

నడకలు మారాయి
స్వాతంత్ర్యానంతరం
సంకెళ్ళ రూపాలు మారాయ్.

ఇప్పటి బానిసత్వం
కొత్త అర్థాల్లో జీవిస్తోంది.

కాలపరిమితి లేని
పనిగంటలు పొద్దస్తమానం
రెక్కలపై వేలాడుతూనే ఉంటాయ్.

శ్రమజీవులు
నిశ్శబ్ద జీవితాన్ని సాగిస్తుంటే
ఫలితం హత్తుకునే జీవికలు
ఎత్తున మాట్లాడుతుంటాయ్.

భరోసా లేని బతుకుల్లో
జీవితం తడబడుతోంది.

రైతు మట్టి నాదని హత్తుకుంటే
గుండె గుభేల్ మనిపించే
సందర్భాలు అంటిపెట్టుకు
తిరుగుతున్నాయ్.

ప్రాపంచీకరణ ప్రపంచంలో
సన్నకారు రైతు జీవించనూ లేడు
సంతా లేదు సందడీ లేదు
మాల్స్ మాయాజాలంలో
కొట్టుకుపోతున్నాయ్

నిన్ను నువ్వు కోల్పోతున్నావ్
నీ నీడనూ కోల్పోతున్నావ్

నా రైతుకు రాజ్యమేది.
నా కార్మికునికి సంక్షేమ చట్టమేది.

ఓ నా దేశమా
స్వశక్తి ఉపాధి మార్గమా
నా కలల ప్రపంచమా
సమసమాజ స్థాపనలో
వెలుగు రేఖలు రువ్వుకుంటూ రావూ..!

-గవిడి శ్రీనివాస్
9966550601

నాటి కథ

దిద్దుబాటు

-గురజాడ అప్పారావు

"తలుపు! తలుపు!"
తలుపు తెరవఁబడలేదు. ఒక నిమిష మతఁడూరుకొనెను.
గదిలోని గడియారము టింగుమని ఒంటిగంట కొట్టినది.
"ఎంత ఆలస్యము చేస్తిని; బుద్ధిగడ్డి తిన్నది. రేపటి నుంచి జాగ్రత్తగా వుంటాను. యాంటి నాచల్లా పోయి సానిదాని పాట సరదాలో మనసు లగ్నమై పోయినది. ఒక్క పాట సరదాతో కుదరలేదు. మనిషి మీద కూడా సరదా పరిగెత్తుతూంది. లేకుంటే, పోకిరీ మనిషి వలే పాట ముగిసిన దాకా కూర్చోవడమేమిటి? యేదోవక అవకాశము కలుగుజేసుకొని దానితో నాలుగు మాటలు ఆడడపు ఆసక్తియేమి? ఇదిగో లెంపలు వాయించుకుంటున్నాను. రేపటి నుంచి మరి పాటకు వెళ్ళను. నిశ్చయం, నిశ్చయం... గట్టిగా పిలిచితే కమలిని లేవగలదు. మెల్లిగా తలుపు తట్టి రాముడిని లేపగల్గితినా చడి లేకుండ పక్కజేరి పెద్దమనిషి వేషము వెయ్యవచ్చును."
గోపాలరావు తలుపు చేతనంటగానే రెక్కవిడబారెను. "అరే యిదేమి!" అనుకొని, రెక్క మెల్లన తెరవ, నడవలో దీపము లేదు. అంగణము దాటి తన పడకగది తలుపు తీయ, నందును దీపము లేకుండెను. చడిలేక అడుగు వేయుచు మంచము దరికి పోయి కమలిని నిద్రించుచుండెనా, మేల్కొని యుండెనా యని కనుగొన యత్నించెనుగాని, యేర్పరింప లేడయ్యె, అంత జేబు నుండి అగ్గిపెట్టె తీసి పుల్ల వెలిగించెను. మంచముపైని కమలిని కానరాలేదు. నిశ్చేష్టుడై చేతి నుండి అగ్గిపుల్ల నేలరాల్చెను. గదినీ, అతని మనస్సును కూడా చీకటి క్రమ్మెను. వెఱ్ఱిశంకలును అంతకు వెఱ్ఱి సమాధానములును మనసున పుట్టుచు గిట్టుచు వ్యాకులత కలుగజేసెను. బుద్ధి తక్కువకు తనయందో, కానరామికి కమలిని యందో, యేర్పరింపరాని కోపావేశమును, చీకాకును గలిగెను. నట్టి వాకిటికి వచ్చి నిలువ చుక్కల కాంతిని దాసిగాని దాసుఁడు గాని కనపడలేదు. వారికి తగిన శిక్ష వురియేయని గోపాలరావు నిశ్చయించెను.
తిరిగి గది లోనికి పోయి దీపము వెలిగించి, గది నలుదెసల పరికించెను. కమలిని కానరాలేదు. వీధి గుమ్మము జేరి, తలుపు తెరచి చూడ చుట్ట కాల్చుచు తలయెత్తి చుక్కల పరీక్షించుచున్న రాముడు వీధి నడుమ కానవచ్చెను. పట్టరాని కోపముతో వానిని (జూచి గోపాలరావు "రామా! రా!" యని పిలచెను. రాముడు గతక్కుమని చుట్ట పారవైచి, 'బాబు' అని డగ్గెను.
"మీ అమ్మేదిరా?"
"మాయమ్మా? యింటున్నది బాబా"
"మీ అమ్మ కాదురా, బుద్ధిహీనుఁడా, నా భార్యా"
"అమ్మగారా? యెక్కడుంటారు బాబూ? పడుకున్నారు"
"యింట్లోనే లేదు"
రాముడి గుండెలో దిగులు ప్రవేశించెను. గుమ్మములో అడుగు పెట్టఁగానే రాముని వీపుపై వీశ గుద్దులు రెండు పడెను. "చంపేస్తిరి బాబూ" అని రాముడు నేల కూలఁబడెను.
గోపాలుఁడు సదయ హృదయుడు. అక్రమమాచరించితినను జ్ఞానము వెంటనే పొడమి ఆగ్రహావేశము దిగజారి పశ్చాత్తాపము కలిగెను. రాముని చేత లేవనెత్తి, వీపు నిమిరి పశువువలే నాచరించితినని యనుకొనుచు గదిలోకి తీసుకొని పోయెను. కుర్చీ పయి కూచుని "రామా యేమాయెరా?" యని దైన్యముతో ననెను.
"యేటో మాయాలా వుంది బాబూ"
"పుట్టింటికి వెళ్ళియుండునా?"
"అంత వారు కారనా? బాబూ కోపగించితే చెప్పలేను గాని ఆడారు చదువు నేరిస్తే యేటౌతది?"
"విద్య విలవ నీకేం తెలుసురా, రామా!" అని గోపాలరావు మోచేతులు బల్లపయినాని వాని నడుమ తలయుంచి యోచించుచుండ కమలిని చేవ్రాత నొక యుత్తరము కానవచ్చెను. దానిని చదువసాగెను.
"అయ్యా!"
" 'ప్రియ', పోయి 'అయ్యా!' కాడికి వచ్చెనా?"
"పెయ్య పోయిందా బాబూ"
"మూర్ఖుఁడా! వూరుకో!"
"అయ్యా! పది దినములాయె. రాత్రులనింటికి మీ రాకయే నేనెరుగను. మీటింగులకుఁ బోవుచుంటి మంటిరి. లోకోపకారకములగు నుద్యమముల నిదుర మాని చేయుచుంటిమంటిరి. మా చెలుల వలన నిజము నేర్చితిని. నేనింట నుండుటను గదా మీరు కల్లలు పలుకవలసి వచ్చె. నేను పుట్టింట నున్న మీ స్వేచ్ఛకు నిర్బంధమును, అసత్యమునకు అవకాశమును కలుగకుండును.

మీచే దిన దినమును అసత్యమాడించుట కన్న మీ త్రోవకు అడ్డుగ నుండకుండుటయే, పతి మేలు కోరిన సతికి కర్తవ్యము కాదా? నే నీ రేయి కన్నవారింటికి జనియెద సంతసింపుఁడు. వెచ్చము గాక యేపాటి మిగిలియున్నను దయ నుంచుఁడు."

ఉత్తరము ముగించి "నేను పశువును" అని గోపాలరావు అనెను.

"అదేటి బాబు అలా శలవిస్తారు?"

"శుద్ధ పశువును!"

రాముడు అతి ప్రయత్నముచే నవ్వు ఆపుకొనెను.

"గుణవతి, విద్యానిధి, వినయ సంపన్నురాలు, నా చెడు బుద్ధికి తగిన శాస్తి చేసినది".

"ఏటి చేసినారు బాబూ?"

"పుట్టింటికి వెళ్ళిపోయినది – గాని నీకు తెలియకుండా యెలా వెళ్ళిందిరా?"

రాముడు రెండడుగులు వెనుకకు నడిచి "నాను తొంగున్నాను కావాల బాబూ – అలక చేస్తే చెప్పుచాల్ను గాని బాబు ఆడదాయి చెప్పకుండా పుట్టినారింటికి యెల్తానంటే లెంపలాయించి కూకోబెట్టాలి గాని, మొగోరిలాగ రాతలూ కోతలూ మప్పితే ఉడ్డోరం పుట్టదా బాబూ?"

"ఓరి మూర్ఖుఁడా! భగవంతుడి సృష్టిలో కల్లా ఉత్కృష్టమైన వస్తువ విద్య నేర్చిన స్త్రీ రత్నమే. శివుఁడు పార్వతికి సగం దేహము పంచి యిచ్చాడు. యింగ్లీషు వాడు భార్యను బెటర్‌హాఫ్ అన్నాడు. అనగా పెళ్ళాము మొగునికన్న దొడ్డది అన్నమాట. బోధపడ్డదా?"

"నాకేం బోధ కాదు బాబూ"

రామునికి నవ్వు ఆపుకొనుట అసాధ్యముగుచుండెను.

"నీ కూతురు బడికి వెళ్ళుతున్నది గదా విద్య విలవనీకే బోధపడుతుంది. ఆ మాట అలా వుండనియ్యి కాని, నువ్వో నేనో వెంటనే బయలుదేరి చంద్రవరం వెళ్ళాలి. నేను నాలుగు రోజుల దాకా వూరి నుంచి కదలడముకు వీలుపడదు. నువ్వు తాతల నాటి నౌకరువి. వెళ్లి కమలినిని తీసుకురా. కమలినితో యేమి జెప్పవలెనో తెలిసిందా?"

"ఏటా? బాబూ! బాబు నా యీపు పగలేసినారు, రండమ్మా అంతాను".

"దెబ్బల మాట మరచిపో, కొట్టినందుకు రెండు రూపాయలిస్తాను తీసుకో, మరి యెన్నడు ఆ వూసెత్తకు. కమలినితో గాని తప్పిజారి అనుబోయేవు సుమా".

"అనను బాబూ".

"నువ్వు చెప్పవలసిన మాటలు చెబుతాను". బాగా విను.

"పంతులికి బుద్ధి వచ్చింది. యిక యెన్నడూ సానుల పాట వినరు. రాత్రులు యిల్లు కదలరు. యిది ఖరారు". తెలిసిందా? మిమ్ములను గెడ్డము పట్టుకుని బ్రతిమాలుకున్నానని చెప్పమన్నారు. దయదలచి ఆయన లోపములు బయలు పెట్టక రెండు మూడు రోజులలో వెళ్ళిపోయి రమ్మన్నారు. మీరులేని రోజో యుగముగ గడుపుతున్నారు. అని నిపుణతగా చెప్పు–తెలిసిందా?"

"తెలిసింది బాబూ!"

"యేమని చెబుతావో, నాతో వొక మాటు చెప్పు".

రాముడు తలగోకుకొనుచు "యేటా – యేటా – అదంతా నాకేం తెలదు బాబూ – నానంతాను. అమ్మా! నామాటినుకోండి – కాలం గడిపినోణ్ణి – ఆడోరు యెజిమాని చెప్పినట్టల్లా యిని పల్లకుండాలి. లేకుంటే మా పెద్ద పంతులార్లాగ అయ్యగారు కూడా సానమ్మ నుంచుగుంతారు. మీ శెవులో మాట, పట్టంలోకి బంగారబ్బొమ్మలాంటి సానమ్మ వొచ్చింది. మరి పంతులు మనసు మనుసులో లేదు. ఆపై మీ సిత్తం. అంతాను".

"ఓరి వెధవా!" అని గోపాలరావు కోపముతో కుర్చీనుండి లేచి నిలిచెను.

ఊసవలె రాముడు వెలి కెగసెను. అంతట మంచము క్రింద నుండి అమృత నిష్యందిని యగు కలకల నగవును కరకంకణముల హృద్యారావమును విననయ్యెను.

(ఆంధ్రభారతి, 1910 ఫిబ్రవరి)



కథ

మార్గదర్శి

- మాధవరపు కృష్ణ

ఎండలు ముదిరిపోయాయి. ఉదయం పదయ్యే సరికి భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. "వేణ....వేణు" వాకిట్లో నిలబడి అసహనంగా పిలిచిన బలరామయ్య చెమట కారుతున్న మొహం, చేతులు, కంఠాన్ని రుమాలుతో తుడుచుకుంటూ చిరాగ్గా ఉన్నాడు. అందుకు కారణం ఎండలో ఎక్కడెక్కడ తిరిగాడో గాని షర్టు ప్యాంటు స్వేదంతో తడిచిపోయాయి.

బలరామయ్య మరోసారి పిలవబోతుంటే వేణు భార్య సుశీల తలుపు తీసి చూస్తూనే "మీరా అన్నయ్యగారు! ముందు లోపలికి రండి.. ఎండ మండిపోతోంది" కన్న తల్లిలా అప్యాయంగా ఆహ్వానించే సరికి బలరామయ్య రెండు అడుగుల్లో లోపలికి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. తలుపు రెక్కలు మూసేసి ఫ్యాను పూర్తి వేగంలో పెట్టి వెళ్ళి.. ఫ్రిజ్ నుండి వాటర్ బాటిల్ తీసి బలరామయ్య కిచ్చి ఒక పక్కన నిలబడింది సుశీల. క్షణాల్లో సేద తీరాడు. కాస్త స్థిమిత పడ్డాడు. ఖాళీ సీసా కింద పెడుతూ సుశీలని 'ఫర్లేదు కూర్చోమ్మా..!' అన్నాడు.

"వేణు ఎక్కడికెళ్ళాడమ్మా? ఇంట్లో లేదు" అడిగాడు.

వేణు, బలరామయ్య విశ్రాంతి ఉద్యోగులు ...

"చెప్పలేదన్నయ్య గారు! కానీ ఈ మధ్య ఎండకి జడిసి

పొద్దుటే కలం, కాగితాలతో బైటికి వెళ్ళి తిరిగి పదిన్నర లేక పదకొండు గంటల కల్లా ఇంటికి చేరిపోతున్నాడు." చెప్పింది సుశీల.

"కాగితం, కలాలతో వెడుతున్నాడంటే ఏదో కొత్త ఉచిత సేవా కార్యక్రమం మొదలు పెట్టాడన్నమాట. ఇంతకీ అదేమిటో..? మొన్నటి వరకేమో ట్రెజరీ, ఎమ్ఆర్ఓ ఆఫీసుకి పనుల కోసం వచ్చే వాళ్ళకి ఉచితంగా దరఖాస్తులు గట్రా పూర్తి చేసే పనిపెట్టుకోగా.. ఆ వృత్తిపై బతికేవాళు ్ళ బతిమాలితే మానుకున్నాడు. తర్వాత పోస్టాఫీసు దగ్గర మనీ యార్డర్ ఫారాలు, కొత్త పొదుపు ఖాతాల కాగితాలు, పాత ఖాతాల్నుండి డబ్బు విడుదల పత్రాలు, ఉత్తరాలు రాసి పెట్టడం మొదలు పెట్టేసరికి తపాలా ఏజెంట్లు గెడ్డం పట్టుకుని బతిమాలితే విరమించుకున్నాడు. తర్వాత గాంధీనగర్ పార్కులో చెట్లు పోయిన ప్రదేశాల్లో మొక్కలు నాటి సాయంత్రం నీళ్ళు పోస్తున్నాడు..." మధ్యలో సుశీల కల్పించుకుని "ఆపని మాత్రం మానలేదన్నయ్య గారు" అంటూ ఉత్సాహంగా చెప్పింది.

'అవునా!' అంటూనే బలరామయ్య గారూ "ఈ మధ్య ఎవరో అంటే విన్నాను. బస్టాండ్‌లో చదువురాని ప్రయాణికులికి బస్సుల వివరాలు చెప్పి వాళ్లను గమ్యస్థానాలకు చేరుస్తున్నాడట. నిజమా?"

పదిమందికి ఉపయోగపడే పనుల్ని నిస్వార్థంగా తన భర్త చేస్తాడని సుశీలకి బాగా తెలుసు. గనుక ప్రత్యేకించి అడగదు చెబితే విని ఆనందిస్తుంది.

"అమ్మా! సుశీల! వేణు సర్వీసులో ఉన్నప్పుడు కూడా సెలవు రోజుల్లోను అప్పుడప్పుడు సెలవు పెట్టి మరీ ఉచిత సేవ కార్యక్రమాలు చాలా చేశాడు. రిటైరయ్యాక కూడా తిండి, తిప్పల్ని పట్టించుకోకుండా ఎండ, వానల్ని కానకుండా తెగ తిరగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అనారోగ్యం చెప్పిరాదు. అసలు ఆరోగ్యం కోసమేగా ఫించను ప్రధాన ఉద్దేశం. చేతులారా ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నాడని అనిపిస్తోంది నాకు. ఒక శ్రేయోభిలాషిగా, హితుడిగా నా సలహా ఏమిటంటే.. ఈ సేవా కార్యక్రమాలు ఆరోగ్యం క్షీణిస్తే ఆదుకోవు. డబ్బున్నా, రాయితీలున్నా ఉపయోగపడవు. సాయం పొందిన వాళ్ళు 'అయ్యో' అంటారు తప్ప కనీసం కన్నెత్తి చూడను గాక చూడరు. గనుక నీడ పట్టున ఉండి వేళకు ఇంత తిని హాయిగా కృష్ణా రామా అనుకుంటూ పూర్తి విశ్రాంతి పొందడం ఉత్తమం అంటాను." అని ముగించి కాసేపు ఆగాడు. తర్వాత మళ్లీ వాచీ చూసుకుంటూ "పదకొండు దాటినా వేణు రాలేదేమిటమ్మా?" అని తలుపు వేపు చూశాడు.

"ఆయనతో ఏదయినా పని ఉందా అన్నయ్య గారు!" అనడిగింది సుశీల. బలరామయ్య ఓ నిట్టూర్పు విడిచి "ఉందమ్మా? విను. ఈ ఉదయం ఎనిమిది గంటలకు ఒక అపార్టుమెంటు కోసం కాళ్ళకి బలపాలు కట్టుకుని ఒక్క వీధిని వదలకుండా తెగ తిరిగి వెదికాను. కాని నాక్కావాల్సిన అపార్టుమెంటు దొరకలేదు. ఎవరిని అడిగినా చెప్పలేక పోయారు. ఇంతటి ఎండలో పని గట్టుకుని ఎందుకు తిరిగానంటే.. ఢిల్లీలో ఉంటున్న మా అబ్బాయి వాళ్ళమ్మాయికి.. అదేనమ్మా మా మనవరాలికి సంబంధాలు చూస్తున్నాడు. ఇక్కడ ఐశ్వర్యానో.. ఆర్యానో పేరుగల అపార్టుమెంటులో మంచి వరుడు ఉన్నాడని తెలిసిందట వాడికి. నన్ను వెంటనే వెళ్ళి వాకబు చేసి వివరాలు తెలియజేయమన్నాడు. వెంటనే ఆ పనిపై కాలు కాలిన పిల్లిలా తిరిగి తిరిగి దొరక్క ఇక్కడకొచ్చాను." అని అసలు విషయం చెప్పాడు.

ఆ మాటకి బలరామయ్య నేటి జనావళి నిర్వాకం తీరు చెప్పుకొచ్చాడు.

"ప్రస్తుతం జనం బంధాలు అనుబంధాలు తెంచుకుని ఏకాకి కుటుంబ జీవిగా బతుకుతున్నాడు. ఇరుగు పొరుగెవరో తెలీదు. తెలుసుకోవాలనే ఆసక్తి చూపరు. మనిషి సంఘ జీవి అన్న పునాది మర్చిపోయారు. ఇళ్లల్లో నూతుల్లోని కప్పల్లా ఉంటున్నారు. నా వద్ద సరైన అడ్రస్ లేకపోవడంతో ఎవరిని అడిగినా చెప్పట్లేదు. గతంలో వీధికి ఒకటి అరా అపార్టుమెంట్లుండేవి. ప్రస్తుతం పుట్టగొడుగుల్లా పుడుతున్నాయి. మూగఎండేమో ప్రాణం సాలొచ్చింది. ఇక తిరిగే ఓపిక లేక చివరి ప్రయత్నంగా ఆ ప్రాంతంలో ఉత్తరాలిచ్చే తపాలా ఉద్యోగికి తెలిసి ఉండొచ్చన్న ఆశతో వాకబు చేసుకుని అతగాడింటికి వెళ్ళాను. ఆదివారం అని ఊరు వెళ్ళాడని తెలిసి ప్రాణం ఉసూరుమంది. ఇక చేసేది లేక వేణుకి తెలుస్తుందన్న దింపుడు కళ్ళం ఆశతో వచ్చానమ్మా. ఇలా ఉంది పరిస్థితి." అని బలరామయ్య అంటుండగానే వేణు రానే వచ్చాడు. బలరామయ్యను చూసి కూర్చుని "నువ్వొచ్చి ఎంత సేపయ్యింది?" అంటూ నవ్వుతూ పలకరించాడు.

"నేను ఎప్పుడొస్తే ఏం గాని తమరు లేరుగా!" అని బలరామయ్య సరదాగా ఎత్తిపొడిచాక అందుకు నవ్వుతూనే "ఎత్తిపొడుపులు కట్టిపెట్టి ఎందుకొచ్చింది చెప్పు"? అని అడిగాడు.

సుశీల నీళ్ల గ్లాసు భర్తకు అందిస్తూ తనకి బలరామయ్య చెప్పిన విషయాన్ని వివరంగా చెప్పింది.

"తన దాకా వస్తే గాని ఎవరికి ఏది తెలిసిరాదు" అని వేణు వేళాకోలం చేస్తుంటే.. బలరామయ్య అడ్డుతగిలి "నాలా నువ్వు, నీతో బాటు ఎంతో మంది అపార్టుమెంట్ల ఆచూకీ దొరకని బాధితులవుతారు" అంటూ తన ప్రయాస తల్చుకున్నాడు. వేణు మిత్రుని బాధను అర్థం చేసుకున్నాడు.

"ఎప్పుడో కాదు ఈ మధ్యే.. నీ లాగే ఒకసారి నేను కాళ్ళరిగిపోయేట్టు తిరిగేసిన బాధితుడినే. ఈ సంస్కృతి నివృత్తి ఏమిటా అని తీవ్రంగా ఆలోచించాను. ఒక నిర్ణయానికొచ్చాను. వెంటనే కొంత మంది సహకారంతో, మున్సిపాలిటీ వారి ప్రోత్సాహంతో పని మొదలుపెట్టాను."

"ఏమిటది?" అని బలరామయ్య అన్నాడాసక్తిగా.

"మనలాంటి బాధితుల కోసం ఈ మధ్య ఒక కార్యక్రమం చేపట్టాను. నగర, పట్టణాల్లో చిరునామా సరిగ్గా లేని అపార్ట్‌మెంట్‌లనే కాదు ఇళ్ల ఆచూకీ కూడా తెలీదు. ఎవరూ చెప్పలేరు. ప్రస్తుతం మానవ సంబంధాలూ అధ్వాన్నంగా ఉన్నాయి. ఆరా కష్టమే. అందుకే మేం ప్రతి వీధి తిరిగి అపార్ట్‌మెంట్‌ల పేరు, ఇంటి నెంబర్, వీధి పేరు, పిన్ కోడ్ సంఖ్య వగైరా సమాచారాన్నంతా సేకరించే కార్యక్రమాన్ని నిన్నటికి పూర్తి చేశాం. ఆ వివరాలతో 'మార్గదర్శి' చిత్తు ప్రతి తయారు చేశాం. ఇదిగో ఇదే అది. ఈ మార్గదర్శిలో అక్షర క్రమంలో వివరాలుంటాయి. మనక్కావాల్సిన ఇంటికి సులువుగా వెళ్ళగలం. ఈ 'మార్గదర్శి'ని దాతల సహకారంతో అచ్చొత్తించే ఆలోచనలో ఉన్నాను." అంటూ ఆగి పేజీలు తిప్పి చూస్తూ ఒక పేజీ వద్ద ఆగి.. "నీ ఐశ్వర్య టవర్స్ గాంధీనగర్ రెడ్ క్రాస్ వీధిలో ఉంది. ఇంటి నెం...." అంటూ వేణు చదివేసరికి బలరామయ్య మిత్రుడి మంచి పనికి మెచ్చుకున్నాడు.

ఇంతకు ముందు వేణు ఉచిత సేవల గురించి సుశీలతో 'ఎందుకమ్మా ఈ తలనొప్పంటూ..' చెప్పిన తన ఉచిత సలహా గుర్తుకొచ్చి సిగ్గుపడ్డాడు. సమాజ సేవకులు పది మందికి ఉపకరించామన్న ఆత్మానందంతో హాయిగా నిండైన జీవితాన్ని ఆస్వాదిస్తారు. తన సలహా ప్రకారం వేణు మంచి పనులకు వీడ్కోలు చెప్పి ఉంటే ఈ 'మార్గదర్శి' రూపు దాల్చేది కాదు. తనకి ఉపయోగపడింది కూడా.

'సమయానికి నాకు ఉపయోగపడిన 'మార్గదర్శి'ని అచ్చు వేయించేందుకు నా వంతు డబ్బు సాయం చేస్తాను. ఫించను అందుక్కాదు.. ఇందుక్కూడా' అని తలిచాడు బలరామయ్య. ఒక మంచి పనికి చాలా మంది బలరామయ్యలు స్పందిస్తారు.

✦

టమాటా రసం

కావాల్సిన పదార్థాలు

టమాటోలు-1/4 కేజీ
నీరు- తగినన్ని
ఉప్పు- తగినంత
పసుపు- చిటికెడు
నూనె- 2 టేబుల్ స్పూన్లు
పచ్చిమిర్చి-4
చింతపండు-కొద్దిగా
కరివేపాకు- 2 రెబ్బలు
జీలకర్ర-1/4 టీ స్పూన్
ఆవాలు- 1/4 టీ స్పూన్
మెంతులు-1/2 టీ స్పూన్
ఇంగువ - కొద్దిగా
ఎండుమిర్చి- 5 (చిన్న ముక్కలుగా కట్ చేయాలి)
కొత్తిమీర తరుగు - 1 కప్పు

తయారుచేసే విధానం

ముందుగా చింతపండును పది నిమిషాలు నీటిలో నానబెట్టాలి. తర్వాత ఈ నీళ్లలో చింత పండు, టమాటాలు మెత్తగా మెదిపి తుక్కు తీసేయాలి. అందులో చిటికెడు పసుపు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి స్టౌపై మరగనివ్వాలి. రసం కొద్దిగా మరిగాక ఒక బాణలిలో నూనె, ఎండుమిర్చి, శెనగపప్పు, కరివేపాకు, జీలకర్ర, ఆవాలు, మెంతులు, ఇంగువ వేసి పోపు పెట్టుకోవాలి. దించే ముందు సన్నగా తరిగిన కొత్తిమీర వేసుకుంటే ఘుమఘుమలాడే టమాటా చారు రెడీ!



మజ్జిగ చారు

కావాల్సిన పదార్థాలు

ఉల్లితరుగు- 1కప్పు
పెరుగు/ మజ్జిగ - 1 కప్పు
అల్లం తరుగు - 1టీ స్పూన్
పచ్చిమిర్చి- 2
కరివేపాకు -8 రెబ్బలు
ఇంగువ- కొద్దిగా
ఆవాలు- 1/4 టీ స్పూన్
జీలకర్ర-1/4 టీ స్పూన్
మెంతులు-1/4 టీ స్పూన్
కొత్తిమీర తరుగు-1/4 కప్పు
ఉప్పు- రుచికి సరిపడా
నూనె- తగినంత

తయారుచేసే విధానం

ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువు ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. అల్లం, పచ్చిర్చిని కూడా చిన్న ముక్కలుగా కట్‌చేయాలి. కొత్తిమీరను సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత స్టౌపై పాన్ పెట్టి నూనెవేసి వేడి పడ్డాక ఆవాలు, జీలకర్ర, మెంతులు, కరివేపాకు రెబ్బలు వేసి వేయించాలి. ఇప్పుడు ఇంగువ, అల్లం, పచ్చిమిర్చి ముక్కలను కూడా చేర్చి వేయించాలి. రెండు నిమిషాలు వేగిన తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. ఉల్లిపాయల్ని మరీ ఎక్కువగా ఫ్రై చేయకూడదు. ఇప్పుడు కొద్దిగా ఉప్పు వేసి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. తర్వాత పెరుగుని చిలికి పల్చని మజ్జిగలా చేసుకుని ఈ మిశ్రమాన్న అందులో కలపాలి. రుచిని బట్టి కొద్దిగా ఉప్పు వేసుకోవచ్చు. ఇప్పుడు మొత్తం పదార్థాలు మజ్జిగలో కలిసేలా బాగా కలిపి కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేసుకుంటే మజ్జిగ చారు రెడీ!

ములక్కాడ సాంబార్

కావాల్సిన పదార్థాలు

కందిపప్పు - 1/2 కప్పు
ములగకాడ ముక్కలు లు- 10
క్యారెట్ ముక్కలు - 6
ఉల్లిపాయ ముక్కలు 1/2 కప్పు
పచ్చిమిర్చి -5
కరివేపాకు- 8 రెబ్బలు
వెల్లుల్లి - 5 రేకలు
చింతపండు - 2 టేబుల్ స్పూన్లు
పసుపు - 1 టీ స్పూన్
కారం - 1టేబుల్ స్పూన్
ధనియాల పొడి - 1 టేబుల్ స్పూన్
మెంతి పొడి - కొద్దిగా
ఆవాలు - 1 టీ స్పూన్
జీలకర్ర - 1 టీ స్పూన్
నూనె- 4 టేబుల్ స్పూన్లు
ఉప్పు - తగినంత
నీరు సరిపడా

తయారుచేసే విధానం

ముందుగా కప్పునీటిలో చింతపండు నానబెట్టాలి. కుక్కర్‌లో అర కప్పు కందిపప్పు, 3 కప్పుల నీళ్లు ఉంచి స్టౌ పై పెట్టి చిన్న మంటపై 15 నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు వెడల్పాటి ఫ్యాన్ తీసుకుని స్టౌపై ఉంచి అందులో నూనె వేసి వేడిపడ్డాక జీలకర్ర, ఆవాలు వేసి వేగనివ్వాలి. ఇప్పుడు పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి 5 నిమిషాలు వేయించాలి. తర్వాత క్యారెట్, టమోటా ముక్కలు కూడా వేసి మరికొంతసేపు వేయించుకోవాలి. వీటిలో ములగ కాడ ముక్కలు కూడా వేసి మరో ఐదు నిమిషాలపాటు బాగా వేయించాలి. పాన్ మూత పెట్టి కొద్దిగా మగ్గనిచ్చి మెంతి పొడి, పసుపు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో కుక్కర్‌లో ఉడికించిన కందిపప్పు మిశ్రమాన్ని చేర్చి అన్నీ కలిసేలా కలిపి ముక్కలు బాగా ఉడకనివ్వాలి. ముక్కలు ఉడికిన తర్వాత నానబెట్టిన చింతపండు తొక్కును వేరుచేసి ఆ నీటిని కూడా ఈ మిశ్రమంలో పోయాలి. అవసరమైతే మరింత నీరు పోసి ఉప్పు, కారం, కరివేపాకు, ధనియాల పొడిని కూడా వేసి ఇరవై నిమిషాల పాటు ఉడక నివ్వాలి. సాంబారు మరీ ఎక్కువ సేపు ఉడికితే నీరంతా ఆవిరియ్యి చిక్కబడిపోతుంది. ముక్కలకు ధనియాల పొడి ఉప్పు అన్నీ పట్టే వరకు వేడిచేసి స్టౌ నుండి దించేయాలి. కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేయాలి. ఇడ్లీ, అన్నంలో పోసుకు తింటే సాంబార్ టేస్టీగా ఉంటుంది.

బాల నేస్తాలు

లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్... నేను బాలీవుడ్ స్టార్‌ని! ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో చెప్పండి?

పదాలు గుర్తించండి

ఇక్కడ బోలెడన్ని అక్షరాలున్నాయి. కింద ఇచ్చిన పదాలు ఆ అక్షరాల్లో ఎక్కడున్నాయో గుర్తించి పెన్‌తో మార్క్ చేయండి.

T F E
T B U B W G S V P
Z S C F O A L X D A B C E
L J I W G X Q Y E C I L O P D B M
L G T Y M A F E D R E C N A D U A F L
Z R N O P B R C R R L O C N D D O C T O R
T E C N H B F I R E F I G H T E R P X C R
Z D T J D O U D P R O F E S S I O N A L E B I
K I N Z A T J E X H J P T U C U H C I A B E G
C S L E H R O S S R C O A O M A Z C B L T N J R Q
B B U P O T G T I E B C G L C V O R T N I F R Q R
W T G R K I R I G K O K R I T U A O A C T U B S J
U Y F W A S S A H N Y Q E S P N R R I N P M E U X P G
D Q O R C F T P A E T A Y D T I C R R E P O R T E R M
N L R Z J V R H T R X S I A A Q A Q A C T O R N X W Y
O P N S H S E H E M S N N U N E A R C H I T E C T
Z R O W V M R L Y C T G A I N F C H E M I S T W E
U A H L T F G E W N S H R J O J R A Q P B C K M U
T T C I E R T A Z L E Y X T U I M R E T I R W
F V E A T E E L Q T S I C A M R A H P E F O L
D B A O I Y G E U F A R M E R P P W L G J
Q M U C C C V D D C W I B G B D A Z A H D
D Q O H I I W U X R E C I F F O V V C
N K J E A A T J V W M X Y C W M N
G P R D N U R S E W F F R
O U X V D C B D C
Z J R



Accountant	Coach	Farmer	Pharmacist	Reporter
Actor	Dancer	Firefighter	Photographer	Realtor
Architect	Dentist	Judge	Pilot	Teacher
Artist	Designer	Lawyer	Police officer	Veterinarian
Carpenter	Disc jockey	Librarian	Politician	Writer
Chemist	Doctor	Nurse	Professional athlete	

బొమ్మలు నేర్చుకుందాం

పిల్లలూ! మీకు బొమ్మలు గీయడమంటే ఎంతో ఇష్టం కదూ! మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ లేడి బగ్‌ని ఎలా గీయాలో వరుసక్రమంలో ఇక్కడ ఉంచాడు. దీన్ని చూసి మీరూ ప్రయత్నించండి.



ఏమిటది?

ఆకలి ఉండదు. దాహం ఉండదు. నేల మీద పాకదు. ఏమిటది?



కనిపెట్టండి

ఇక్కడిచ్చిన పళ్లలో యాపిల్ విలువ ఏడు. ఐతే కింద వున్న కూడికల ఆధారంగా మిగిలిన పండ్ల విలువతో పాటు వాటి మొత్తాన్నీ కూడితే ఎంతొస్తుందో కనిపెట్టి ఇక్కడ రాసేయండి.



జ: 5+7 = 12, 7=1+6, 7+12+6=25



తేడాలు గుర్తించండి

ఈ రెండు బొమ్మల్లో ఏడు తేడాలు ఉన్నాయి. వాటిని మీరు గుర్తించి సున్నా చుట్టేయండి.

పిగ్గీ బ్యాంక్



పిల్లలూ! మీరు స్కూల్‌కి వెళ్లేప్పుడు లంచ్ బాక్స్‌తో పాటు వాటర్ బాటిల్‌ని కూడా తీసుకెళతారు కదూ.. ఐతే మీరు కొత్త బాటిల్స్ కొనుక్కున్నప్పుడు పాత వాటిని పడేస్తుంటారు. ఈ సారినుంచి వాటిని అలా పడేయకండే! ఎందుకంటే మాదగ్గర ఒక ఐడియా వుంది. మీకు అమ్మానాన్నలు స్కూల్‌కెళ్లేప్పుడు పాకెట్ మనీ ఇస్తుంటారు కదా! ఆ డబ్బులతో మీకు నచ్చిన వస్తువులను కొనుక్కుంటుంటారు. ఐతే వాటిలో కొంత డబ్బుల్ని దాస్తే అవి మీకు తర్వాత ఉపయోగపడతాయి. వాటిని భద్రపరుచుకునేందుకు ఏదైనా బ్యాంకులాంటి వస్తువు మీదగ్గరా ఉంటే భలేగా వుంటిది కదా అందుకే పాత వాటర్ బాటిల్స్‌ని పడేయకుండా వాటితో పిగ్గీ బ్యాంక్‌ని ఎలా తయారు చేయాలో నేర్పిస్తాం. మీరూ ట్రైచేయండి.

కావాల్సిన వస్తువులు

పాత వాటర్ బాటిల్ (చిన్నవి), మూతలు-4, కత్తెర, కన్‌స్ట్రక్షన్ పేపర్, గమ్, స్కెచ్ పెన్

తయారుచేసే విధానం

ముందుగా మూత వున్న పాత వాటర్ బాటిల్‌ని తీసుకుని మీరు డబ్బులు వేసేందుకు వీలుగా వుండేట్లు మధ్యలో నిలువుగా చిన్న రంధ్రాన్ని చేయండి. తర్వాత కన్‌స్ట్రక్షన్ పేపర్ తీసుకుని దాన్ని బాటిల్ మధ్య బాగంలో చుట్టి గమ్‌తో అతికించండి. మీకు నచ్చిన రంగును వేసి ముందుగా మీరు చేసిన రంధ్రం కనిపించేలా కత్తెరతో కాగితంపై నిలువుగా గీసుకోండి. ఇపుడు కన్‌స్ట్రక్షన్ పేపర్‌పై పిగ్గీ చెవులను గీసుకుని జాగ్రత్తగా కత్తెరతో కత్తిరించి బాటిల్ ముందు భాగంలో అతికించండి లేదా కత్తెరతో రంధ్రాన్ని చేసి అందులో చెవుల భాగాన్ని దూర్చి అంటించండి. ఇప్పుడు నాలుగు బాటిల్ మూతలు తీసుకుని పిగ్గీకి నాలుగు కాళ్లు వచ్చేలా వాటిని బాటిల్‌కి రెండు పక్కలా అతికించండి. అంతే పిగ్గీ బ్యాంక్ రెడీ! ఇప్పుడు మీ దగ్గరున్న డబ్బుల్ని అందులో వేయండి. ఇలా రోజూ కొంత డబ్బుని దాస్తూవుంటే మీకు తెలీకుండానే అవి పెద్ద మొత్తంలో పోగవుతాయి. వాటితో బుక్స్ ఇంకా మీకు కావాల్సిన వస్తువులను కొనుక్కోవచ్చు.

పూరించండి

ఈ బొమ్మల ఆధారంగా వాటి పేర్లేమిటో తెలుసుకుని ఖాళీలను పూరించండి.

జవాబు: cat, table, gift, grape, flower, time, shoes, pencil, train

ప ద వి కా స ం - 11

కూర్పు: టి.డి. ప్రసాద్

1		■	2	■	3	4	■	5	
	■	6			■	7	8		■
9	10		■	■	11			■	12
■	13		14	■		■	15	16	
17		■	18	19			■	20	
	■	21			■	■	22		
■	23			■	24	25			■
26			■	27			■	■	28
29		■	30	■		■	31	32	■
33			■	34	■	35			

ఆధారాలు

అడ్డం

1. వెలుగు, ఓ సినీనటి (2)
3. పంచెలు, చీరెలకు వేసే జలతారు, నక్కీ (2)
5. పెనిమిటి (2)
6. బొమ్మలు (3)
7. కడలి, సాగరం (3)
9. సంచరించు, పరిభ్రమించు (3)
11. దు:ఖమయం (3)
13. మన దేశానికి చెందిన ప్రముఖ కార్ల కంపెనీ (3)
15. విపత్తు (3)
17. వంగు, ఒరుగు (2)
18. నొసలు, నుదురు (4)
20. కలహం, యుద్ధం (2)
21. రెండూ, మూడూ కంటే ముందుది (3)
22. తనిఖీలు (3)
23. ప లేని అలుపము (3)
24. ఆంగ్లంలో రెండుసార్లు డబ్బు (4)
26. విమలకుమారి 1,2,4 (3)
27. గారడీ బాబాలు కూడా చేసి చూపెట్టేది (3)
28. ఈఫిల్ టవర్ మొదట్లో ఏముంది (1)
29. వెనుదిరిగిన ర్యాలీ (2)
30. ఇంగ్లీషులో కిరణం (1)
31. చరాస్తులు చివరి వరకు లేవు (2)
33. కూతురు, ఒక సంవత్సరం (3)
34. అడ్డం 28, 30తో కలిపితే ఈరాత్రి (1)
35. పనామా పత్రాల్లో దీనిగురించే వెల్లడైంది (4)

నిలువు

1. మిక్కిలి ప్రసిద్ధి (3)
2. పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లే -- స్పెషల్ (2)
4. మళ్లీ సర్వే చేయడం (3)
5. పదిలం, జాగ్రత్త (2)
6. లేత ఆకులు (3)
8. ఆముదం అడుగు నుంచి సరిగా లేదు (3)
10. చేతిగుడ్డ (3)
11. నిర్లక్ష్యము చేయుట 1,4,7 (3)
12. పేకాట వంటివి ఆడేవారు (4)
14. బొట్టు (4)
16. పదపోదామని 1,3,4,6 (4)
17. న్యూస్, వృత్తాంతం (2)
19. దుడ్డు కర్ర (2)
21. చిందు, కారిపోవు (3)
22. వారాల్లో రెండోది (2)
23. అవమానం, అగౌరవం (4)
24. గొప్పరుషి (3)
25. ఎల్లపుడు (2)
26. కలిసిపోవడం (3)
31. మజ్జిగ (2)
32. ఆదర్శవంతుడులో ఏఎన్నార్‌తో, విక్రమార్కుడులో నాగార్జునతో హీరోయిన్‌గా నటించిన తార (2)

సుడోకు

		9		1		6	3	
		5	6	9				8
2						9		4
		1	7			8	9	
		3	8		9	1		
	9	7			6	2		
9		8						2
1				8	5	3		
	6	2		4		5		

గతవారం జవాబులు

9	3	4	6	5	7	8	1	2
6	1	7	8	3	2	4	9	5
2	5	8	1	9	4	7	6	3
1	6	9	2	4	3	5	8	7
3	7	5	9	8	1	2	4	6
8	4	2	7	6	5	1	3	9
5	9	6	4	7	8	3	2	1
7	8	1	3	2	9	6	5	4
4	2	3	5	1	6	9	7	8

1 ఏ	2 క్రే	త	■	3 మే	కు	■	4 వం	క	■
5 జ	ను	■	6 తా	ళం	■	7 గం	తు	■	8 అం
యం	■	9 గా	నం	■	10 అం	దం	■	11 రం	బే
■	12 నీ	లం	■	13 జ	త	■	14 న	గు	ద్క
15 టీ	న	■	16 అ	మ	రి	క	■	17 మ	ర్
18 కె	వ్వు	19 కే	క	■	క్షం	■	20 వ్య	యం	■
ట్	■	21 త	టా	22 కం	■	23 లు	హా	■	24 పే
■	25 ఆ	పు	■	26 చం	27 టి	■	28 రం	29 గ	డు
30 నూ	ట	ప	ది	■	31 పో	32 ల	వ	రం	■
33 క	లు	అ	■	34 జె	■	శ్రీ	■	■	35 డ్



కోక రెక్కలు



పక్షుల్లా రెక్కలు కట్టుకు ఎగిరిపోవాలని ఎవరికుండదు. అది కూడా సరిపోదట? సీతాకోక చిలుకల రెక్కల్లా రంగుల్ని, అమరికల్ని కలబోసుకు రెపరెపలాడలాట. ఇలాంటి వారి కోసమే స్పానిష్ కాస్ట్యూమ్ డిజైనర్ అలాస్సీ బటర్ ఫ్లై స్కార్ఫ్‌లను రూపొందించింది. తేలికైన మస్లిన్‌పై సీతాకోకచిలుక రెక్కల ప్రింట్లు వేసింది. వీటిని ధరిస్తే దేవ కన్యల్లా కనిపిస్తున్నారు ముద్దు గుమ్మలు. వాటితో ఎగిరే అవకాశం లేకున్నా అవి కట్టిన అందంతో వాటిల్లో మాత్రం మనసు రెక్కల్ని ఆడిస్తున్నారు. అలాస్సీ గ్రెనడాలోని ఓ కుట్టుపనివారి కుటుంబంలో పుట్టింది. గ్రెనడా ఫ్యాషన్ డిజైన్ అండ్ ఆర్ట్ స్కూల్‌లో సృజనకు అల్లికలేసింది. ప్రస్తుతం ఇస్టిటుటో యూరోపియో డి డిజైన్‌లో చిత్ర, నాటక, ఒపెరా, టీవీ రంగాల కాస్ట్యూమ్స్ కోర్సులో మాస్టర్ డిగ్రీ చేస్తోంది. అప్పుడప్పుడు ఇలా తన ప్రతిభకు రెక్కలు కడుతోంది.









మంచు డిజైన్



ప్రకృతి అణువణువులో ఓ డిజైన్ ఉందంటే నమ్మరు కదా! ఇవేంటో తెలుసా? క్రిస్టల్‌తో ఎవరో డిజైనర్ చేసిన కళాకృతులు కానేకావు. అవి స్వచ్ఛమైన మంచు బిందువులు. అచ్చు సాంకేతిక డిజైన్లలా అతి సంక్లిష్టంగా కనిపిస్తున్నాయి. క్షణాల్లో కరిగిపోయే వీటిని అతి దగ్గరగా ఫొటో తీస్తే ఇలా ఊహకు అందని రూపాల్లో చక్కని సిమ్మెట్రీతో ఉన్న తీరు తెలుస్తుంది. కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ కెన్నెత్ జి.లిబ్రెచ్ట్ ఈ వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చారు. ఆ తర్వాత చాలా మంది ఈ సూక్ష్మాన్ని పట్టేశారు. అద్భుతం కదూ.











Check List

Book Number	KNSR02B117	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mouni	Cutting By	Mouni
Scanned By	Shameera	Pages	29